నవంబర్ 2004  Rs. 12 /-

చందమామ

దీపావళి శుభాకాంక్షలు

చందమామ

ఈ నెల విశేషాలు

సంపుటి: 111 నవంబర్ 2004 సంచిక:5



భల్లూక మాంత్రికుడు-13

9



కోపిష్ఠిముని (జే.క)

15



ఏడోరోజు

విదేశ పూర్వగాథలు (ఫ్రాన్స్)

22



విష్ణు కథ-11

49

ఈ సంచికలో...

SUBSCRIPTION

For USA and Canada
Single copy $2
Annual subscription $20
Remittances in favour of Chandmama India Ltd.
to
Subscription Division
CHANDAMAMA INDIA LIMITED
No. 82, Defence Officers Colony
Ekkatuthangal, Chennai - 600 097
E-mail:
subscription@chandamama.org

చందా
ఎయిర్ మెయిల్ ద్వారా అన్నిదేశాలకు పన్నెండు సంచికలు రూ: **900**
ఇండియాలో బుక్‌పోస్ట్‌ద్వారా రూ. **144.00**
చందా డబ్బు డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగానీ, మనిఆర్డర్ ద్వారాగానీ
'చందమామ ఇండియా లిమిటెడ్' పేరిట పంపండి.



వ్యవస్థాపకులు
బి. నాగిరెడ్డి - చక్రపాణి

భిన్నమైన కలలు!

బాలల దినోత్సవం సందర్భంగా వెలువరించిన మరో పిల్లల ప్రత్యేక సంచిక ఇప్పుడు మీ చేతుల్లో ఉంది. బాలబాలికలలోని సృ జనాత్మకశక్తిని ప్రోత్సహించాలనే ల ్యంతో చందమా మ గత ఐదేళ్ళుగా ఒక విలక్షణమైన ప్రయోగం చేస్తున్న విషయం పాఠకులకు తెలిసినదే. ప్రత్యేక సంచిక కోసం పిల్లల నుంచి కథలను, చిత్రాలను ఆహ్వానించి సమర్థవంతులైన బాలచిత్ర కారులను గుర్తించి, వారిని చెన్నయ్‌కి పిలిపించి - బాలరచయితల కథలకు బాలచిత్రకారుల చేత బొమ్మలు వేయించి ప్రచురిస్తున్నాం. ఈ ప్రయత్న ఫలితం మీ రిప్పుడు కళ్ళెదుట చూస్తు న్నారు. చూసి, చదివి ఆనందించండి!

ఈ పోటీకి పిల్లలు పంపిన కథలను చదువుతూ న్నప్పుడు ఒక విషయం స్పష్టంగా తెలియ వచ్చింది. ఎక్కువ కథలు కలల చుట్టే తిరిగాయి. కలలు క నడం మానవసహజం. మరీ పసివాళ్ళయితే అద్భుతంగా కలలు కంటారన్న విషయమూ వాస్తవమే. అలాంటి వారినుంచి కలల కథలే ఎక్కువగా రావడంలో ఆశ్చర్యం లేదు. అయితే, ఒక కథను చక్కని అంశంతో ప్రారంభించి వివిధ సంఘటనలతో క్రమక్రమంగా చెప్పుకుంటూ వెళ్ళి, ఆఖరికి ఇదంతా ఒక కల అని ముగిస్తే, చెప్పదలచిన విషయం పలచబడి పోతుందన్న విషయం మరిచిపోకూడదు.

నూతన ప్రపంచం పట్ల ఆసక్తితో నిండిన ఉత్సుకత, తెలుసుకోవాలన్న తపన కారణంగా మనలో పసిప్రాయం నుంచే పరిశీలనాశక్తిఅలవడుతుంది. వాటికి మన ఊహాశక్తిని మేళవించి, వాస్తవికతను ప్రతిబింబించే చక్కని కథలను సృష్టించవచ్చు.

అందుకు చదవడం ఒక్కటే చేయూతనిస్తుంది. మంచి కథలు, కవితలు, వ్యాసాలు పాఠకుల హృదయాలలో నూతన ప్రపంచాలను ఆవిష్కరిస్తాయి. వింత వెలుగులను ప్రసరింపజేస్తాయి. ఆ వెలుతురులో మన ఆశలకూ, ఆశయాలకూ రూపకల్పన చేసుకుంటూ - మన ప్రియతమ రాష్ట్రపతి డా. ఎ. పి.జె. అబ్దుల కలాం తరచూ కాం ించే విధంగా గొప్పగొప్ప కలలు కంటూ వాటిని సాకారం చేసుకోవడానికి నిర్విరామంగా కృషిచేయాలి!

సంపాదకుడు : **విశ్వం**

Visit us at : http://www.chandamama.org



''కలలు కందాం, రండి!'' వ్యాసరచన పోటీ

రూ. 250లు బహుమతి పొందిన వ్యాసం

నేను శ్రద్ధగా 6వ తరగతి పాఠ్యాంశాల ను వు హైస్కూల్లో ఉపాధ్యాయు లు బోధించగా విన్నాను. అంకిత భావంతో బాగా చదివాను. సంవత్సరా ంత పరీక్షలయు ందు ప్రతి సబ్జెక్టులోనూ వు ంచి వూ ర్కులు సంపాదించి 6వ తరగతిలో ద్వితీయు బహు వు తిని ఈ సంవత్సరం ఆగష్టు 15వ తారీఖు న స్వాతంత్ర్య దినోత్సవం నాడు వూ స్థానిక ఎం.ఎల్.ఏ గారి చేతు ల వీ దు గా తీసు కున్నాను.

ప్రతిరోజూ సాయు ంకాలం వేళలలో, సెలవురోజులలో అర్థదినవు వూ వీధిలోని చేనేత కార్మిక నిరక్షరాస్యులకు, బడికి వెళ్ళలేని బాల వికలాంగులకు, గృహిణు లకు నా శక్తివు ేర రాయు డం, చదవడం నేర్పుతు న్నాను. మొదటగా మా ఇంటియందు మా నాన్నమ్మగారికి అక్షరాలు నేర్పడం ఆరంభించాను.

వూ ఇంటి పేరటియు ందు 1 బొప్పాయి మొక్కను, 3 సీతాఫలం మొక్కలను, 2 జామ మొక్కలను, 1 ముద్దమందారం మొక్కను, 1 ఉసిరిక మొక్కను, 10 తులసి మొక్కలను వు రియు వూ ఇంటి వు ందు భాగాన వీధిలో ఎడవు వైపున ఒక వేప మొక్కను, కుడివైపున కానుగ మొక్కను నాటాను. ప్రతి రోజూ ఉదయం మరియు సాయంకాలం మొక్కలకు నీరు పోస్తున్నాను. మొక్కలు చక్కగా ఏపుగా పెరగడం చూ సి సంతోషిస్తున్నాను. వీధిలోని వు క్కలకు చుట్టూ ముళ్ళకట్టెలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశాను.


ప్రస్తుతం నా వయు స్సు రీత్యా గ్రావు సెవు లకూ, పట్టణ ప్రాంతాలకూ వెళ్ళలేను. కావున తాగుడు, జూదం వంటి దుర్వ్యసనాలకు లోనైన వారిని శాశ్వతంగా బయు ట పడేలా చేయు లేను. కాని వు ను వు ందు పెరిగి పెద్దవాడయ్యూ క నా స్నేహితు లతో ఒక జట్టుగా ఏర్పడి, ఒక సాంఘీ క సేవాకార్యక్రవు ం కింద వూ కు అందు బాటు లో ఉన్న గ్రావు సెవు లకు,పట్టణ ప్రాంతాలకు వెళ్ళి అక్కడ తాగుడు, జూదవు లాంటి దు ర్వ్యసనాలకు బానిసలైన వారిని ఆదరించి ఆ వ్యసనాల ను ంచి వారు శాశ్వ తంగా బయు టపడేలా క షిచేస్తాను.

పెరిగి పెద్దవాడినై భవిష్యత్తులో వు ంచి వు ంచి పెద్ద చదు వులు చదివి, ఉన్నత ప్రభు త్వ (కలెక్టర్) ఉద్యోగం సంపాదించి ఆదర్శప్రాయు డిగా నా కుటు ంబ గౌరవం పెంపొందిస్తూ, ఎలాంటి కుల వు త భాషా భేదాలు పాటించకుండా నిజాయు తీగా ఉంటూ, అవినీతి రహిత సవూ జం కోసం పాటు పడతాను. వికలాంగు ల పట్ల స్నేహంగా ఉంటూ ప్రభు త్వ పరంగా లభించే ఫలాలను అందిస్తూ వాళ్ళు కూడా వు న అందరిలాగే వూ వూ లు జీవితం సాగించడానికి దోహద పడేలా శ్రవు స్తాను. నా దేశ అభివృద్ధినీ, నా దేశ ప్రజలు సాధించే ఘన విజయూ లనూ చూ సి ఆనందిస్తూ, సగర్వంగా వాటిని చాటి చెబుతాను.

ఎల్. లక్ష్మినాథ్ (టి.జి.ఎల్.వి. హైస్కూల్)
5/1697 ఎస్.ఎస్.ఎస్. వీవర్స్ కాలనీ,
హనుమాన్‌నగర్, ఆదోని - 518 301, కర్నూలు జిల్లా (ఆం.ప్ర)

పాఠకులకు కథల పోటీ (జూన్)

ఉత్తమ బహుమతి పొందిన ముగింపు!



పూజారి కోరిక విన్న గ్రామస్థులు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. పూజారి కోరిక తీర్చాలంటే ఎక్కువ డబ్బు కావాలి. ఒకవేళ ఆయన కోరిక తీర్చినా మళ్ళీ మళ్ళీ ఇలాంటి కోరికలు కోరవచ్చు. కోరిక తీర్చకపోతే ఊళ్ళో మరో పూజారి లేడు గనక గుళ్ళో పూజలు ఆగిపోతాయి. ఇలా ఆలోచిస్తున్న సమయంలో వారిలో చంద్రన్న అనే యువకుడు, ''అయ్యా, మీరు నిశ్చింతగా వెళ్ళండి. పూజారి సమస్యను నేను పరిష్కరిస్తాను,'' అన్నాడు. చంద్రన్న మంచివాడూ, తెలివైనవాడూ గనక అతడి మాటవిని గ్రామస్థులు తమ ఇళ్ళకు వెళ్ళిపోయారు.

మర్నాడు తెల్లవారగానే దేవాలయంలోంచి గుడి గంటలు వినిపించాయి. పూజారి ఎప్పటిలాగే ఆ రోజూ వచ్చి పూజాకార్యాలు నిర్వహించడం చూసి గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు.

ఆ రోజు సాయంకాలం గ్రామ పెద్దలు చంద్రన్నను పిలిచి, ''ఈ సమస్యను ఎలా పరిష్కరించావు?'' అని అడిగారు.

చంద్రన్న చిన్నగా నవ్వి, ''మనసుంటే మార్గం ఉంటుంది. పూజారి మన మీద ప్రయోగించిన మంత్రాన్నే, నేను ఆయన మీద ప్రయోగించాను. నాలుగో జామున హడావుడిగా పూజారి ఇంటికి వెళ్ళి తలుపు తట్టి ఆయన్ని పిలిచి, ''స్వామీ, నాకు ఇప్పుడు కలలో దేవుడు కనిపించి, 'ఒరే చంద్రన్నా, నాకు పూజ జరగలేదు. నైవేద్యం లేదు. పూజారి అశ్రద్ధ చేశాడు. తెల్లవారేలోగా ప్రజల సమక్షంలో అబద్ధం చెప్పిన ఆ నీచుడి కుడిచేతిని ఖండించు, వెళ్ళు,' అని ఆజ్ఞాపించాడు. రండి గుడిదగ్గరికి వెళదాం. ప్రజలను పిలుద్దాం,'' అన్నాను. అంతే! పూజారి గడగడ వణికిపోతూ, ''చంద్రన్నా నీకు పుణ్యముంటుంది. ఈ విషయం మరెక్కడా పొక్కనీయొద్దు. ఏదో దురాశకు పోయి అలాంటి కోరిక కోరాను. అలాంటి బుద్ధి తక్కువ పని మరెప్పుడూ చేయను. ఇప్పుడే వెళ్ళి దేవుడికి పూజాది కార్యక్రమాలు నిర్వర్తిస్తాను,'' అంటూ కాళ్ళావేళ్ళాపడి ఆలయం కేసి పరిగెత్తాడు,'' అన్నాడు.

గ్రామస్థులు చంద్రన్న తెలివిని మెచ్చుకున్నారు.

పేండ్యాల సుబ్బారామా
2-7A9, వెంకట్‌నగర్, శివాలయం వద్ద
కాకినాడ 533 003, తూ.గో. (అం.ప్ర)

నందన్ కానన్
జంతు ప్రదర్శనశాల



నందన కానన అంటే 'దేవతల ఉద్యానవనం' అని అర్థం. అరుదైన తెల్లపులులు ఇక్కడ అధిక సంఖ్యలో ఉండడం వల్ల ఇది ప్రపంచ ప్రసిద్ధిని సంతరించు కున్నది. ఒరిస్సా రాజధాని భు వనేశ్వర్‌కు 2 0 కి.మీ . దూ రంలో 4 5 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేయ బడిన ఈ బయో లాజికల పార్క్‌లో ఇప్పుడు 3 0కి పైగా తెల్లపులు లు ఉంటు న్నాయి . ప్రపంచ వ్యాప్తంగా మన్న జంతు ప్రదర్శన శాలలలో ప్రస్తుతం మొత్తం 5 0 తెల్లపులు లే ఉన్నాయి . ఇవన్నీ కూడా చాలావరకు నందన్ కానన్ నుంచి వెళ్ళినవే. 1 9 8 0లో దీపక్, గంగ అనే పులులకు మొట్టమొదటి సారిగా మూడు పిల్లలు పుట్టాయి .ఆ తరవాత పుట్టిన పులిపిల్లలను మ నదేశంలోని ఇతర జంతు ప్రదర్శనశాలలకు పంపారు. నందన్ కానన్ 'వైట్ టైగర సఫారీ' 1 2 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్నది. నందన కాననలో సింహాలకంటూ ప్రత్యేకంగా 2 0 హె క్టార్ల విస్తీర్ణంలో 'లయన్ సఫారీ' కూడా వుంది. ఇలాంటి వాటిలో ఇది ప్రపంచంలోనే మొట్టమొదటిది కావడం చెప్పుకోతగ్గ విశేషం. చండకారణ్యం మ ధ్య ఒకవైపున 5 0 హెక్టార్ల విస్తీర్ణంతో మన్న కంజియా సరస్సును ఆను కుని సహజ సు ందర ప్రక తి వాతావరణంలో నందన కానన జంతు ప్రదర్శనశాల నెలకొనివుంది. ఈ అడవిలోనూ, సరస్సులోనూ దాదాపు 7 0 రకాల క్షీరదాలూ, 2 0 రకాల సరీసృ పాలూ , 8 0 రకాల పక్షులూ శాంతియు త సహజీవనం కొనసాగిస్తున్నాయి . రక రకాల మంచినీళ్ళ చేపలు గల 3 4 చెరువులు నందన కానన మ రో ఆకర్షణ. మ నదేశంలోని జంతు ప్రదర్శన శాలలలో ఇక్కడే 6 2 0 మీ . పొడవైన 'ఏరియ ల రోపవే' 'కేబు ల కార్' మొట్టమొదటి సారిగా ప్రవేశపెట్టారు . దీనిని సందర్శించినప్పుడు , ''తన కోసం ఏదీ కోరకుండా అపార కరు ణతో,దాత త్వంతో తన జీ వఫలాలను ఉదారంగా ప్రసాదించే వింతజీవి అడవితల్లి!'' అన్న గౌతమ బు ద్ధ ుడి మా టలు గు ర్తుకు వస్తాయి .





భల్లూక మాంత్రికుడు

13


[రాజు దుర్ముఖుడు అన్నిటికీ తెగించి, తన రాజ్యాన్ని ఆక్రమించిన సామంతుణ్ణి తరుముతూ కోట ప్రవేశించాడు. కోట తలుపులు బద్దలు కొట్టేందుకు భల్లూకుడూ, ఉగ్రదంష్ట్రుడూ ప్రయత్నిస్తూండగా, విచిత్రమైన మాయామర్కటం ఒకటి అక్కడికి వచ్చి, కాళీవర్మా, భల్లూక మాంత్రికుడూ రావటం చూస్తూనే, కోటగోడ మీది నుంచి లోపలికి దూకేసింది. -తరవాత]

కాళీవర్మనూ, భల్లూక మాంత్రికుణ్ణీ చూసిన ఉత్సాహంలో తలారి భల్లూకుడు ఎగిరి గంతు వేసి, గండ్రగొడ్డలిని గిరగిరా తిప్పుతూ, "ఆహా, అయ్యలారా, ఎన్ని రోజుల తరవాత మీ ఇద్దరి దర్శనభాగ్యం కలిగింది. ఇక నా కష్టాలు గట్టెక్కినట్టే!" అన్నాడు.

భల్లూక మాంత్రికుడు ఎనుబోతు మీది నుంచి దిగి, తలారి భల్లూకుణ్ణి సమీపించి, "ఒరే, భల్లూకా, అంతగా ఆనందపడిపోకు! ఆ వింత కోతిరూపంలో వచ్చినవాడు, నిజంగా కోతికాదు. వాడు విద్యామిత్రుడనే తాంత్రికుడి శిష్యుడైన భ్రాంతిమతి. ముందు వాడు దొంగిలించుకు వచ్చిన నా మంత్రదండాన్ని తిరిగి సంపాదించాలి," అన్నాడు.

తలారి భల్లూకుడు ఏమనేందుకూ తోచక తల ఆడిస్తున్నంతలో, కాళీవర్మ ఆశ్చర్యంగా రాక్షసుడు ఉగ్రదంష్ట్రుడికేసి చూస్తూ, "తలారి భల్లూకా, ఈ రాక్షసుణ్ణీ, ఏనుగులనూ – ఈ పరివారాన్నంతా ఎలా సంపాదించావూ?" అన్నాడు.

ఆ మాటలకు ఉగ్రదంష్ట్రుడు చిన్నగా నవ్వి, "నువ్వేగదా, కాళీవర్మ అనే క్షత్రియు



యువకుడివి? నీ గురించి తలారిభల్లూకుడు చెప్పగా విన్నాను. ఈయనే అన్నమాట, భల్లూక మాంత్రికుడు?'' అని, దూరాన నిలబడివున్న చంద్రశిలా నగరరాజు జితకేతుడి మంత్రినీ, అతడి వెంటవున్న కొద్దిమంది అశ్వికులనూ, సైనికులనూ కాళీవర్మకు చేయెత్తి చూపుతూ, ''కాళీవర్మా! మీ మనుషుల మధ్యకు వచ్చిన రాక్షసుడినైన నన్ను చూసి ఆశ్చర్యపడుతూ కాలయాపన చేయకు. నిన్ను తరుముకు వచ్చిన ఆ సైనికులు రాజు జితకేతుడు పంపిన వాళ్ళని మాయామర్కటం అనగా విన్నాను. వాళ్ళవల్ల రానున్న అపాయం నుంచి ఎలా ప్రాణాలతో బయటపడాలనుకుంటున్నావు?'' అని అడిగాడు.

కాళీవర్మ తన గుర్రాన్ని వెనక్కు తిప్పి, కత్తి దూసి, ఉగ్రదండుడితో, ''నీ పేరేమో తెలియదు. ఇక్కడ ఇంత మందికీ నాయకుడెవరు? నువ్వా, తలారి భల్లూకుడా?'' అని అడిగాడు.

రాక్షసుడు ఉగ్రదండుడు ఆ ప్రశ్నకు జవాబు చెప్పబోయేంతలో తలారిభల్లూకుడు, ''దిరిశెనవన, భైరవా!'' అంటూ కేక పెట్టి, ''కాళీవర్మ దొరా, ఈ రాక్షసుడు ఉగ్రదండుడికీ, దొంగలనాయకుడు నాగమల్లూ, దుర్ముఖుడి అంగరక్షకులూ - అందరికీ నేనే నాయకుణ్ణి. ఏం చేయమంటారు? ఆజ్ఞాపించండి,'' అన్నాడు.

కాళీవర్మ, దిగాలు పడి చుట్టూ కలయచూస్తున్న భల్లూక మాంత్రికుడితో, ''గురూ, తమ ఆజ్ఞ ఏమిటి? ఒకసారి తమ శక్తి ఎలాటిదో చూసిన ఆ జితకేతుడి మంత్రి జీవగుప్తుడు మనమీద దాడి చేస్తాడనుకోను. చూడండి, అలా దూరంగా గుర్రం మీద కూర్చుని ఎలా వణికిపోతున్నాడో,'' అన్నాడు.

భల్లూకమాంత్రికుడు నిరుత్సాహంగా ఒకసారి మూసివున్న కోటద్వారాలకేసి చూసి, ''నా గురువును చిక్కులపాలు చేసిన తాంత్రికుడి శిష్యుడైన ఈ మాయామర్కటుడు, చాటుగా నన్ను వెన్నంటి వస్తున్నాడని తెలియక మంత్రదండాన్ని పోగొట్టుకున్నాను. వాడి సంగతి తెలిసివుంటే, మంత్రదండాన్ని ఆ నది ఒడ్డున చెట్టుకు ఆనించి, నదిలో స్నానానికి దిగివుండేవాణ్ణి కాదు,'' అన్నాడు.

తలారిభల్లూకుడు గండ్రగొడ్డలిని అడ్డంగా రెండు అరచేతుల మీదా పెట్టుకుని మాంత్రికుడి ముందుకు వచ్చి, ''మాంత్రిక ప్రభో! ఆ మంత్రదండం పోయిందని విచారించకండి. ఈ గండ్రగొడ్డలీ మంత్రప్రభావం కలదే

గదా? దీని ధాటికి ఉగ్రదండు డంతటి రాొక్షసుడే హడలెత్తిపోయాడు. ఇది తీసుకుని నన్ను వెంటనే మామూలు మనిషిని చెయ్యండి,'' అన్నాడు.

''నువ్వా సివుర్పించుకోవలసిన రాజు దుర్ముఖుడి తల మాటేమిటి? కోటలో ఈ పాటికి ఆ తల సామంతుడు సూర్యభూపతి కత్తి దెబ్బలకు ఛిన్నాభిన్నమై వుంటుంది,'' అన్నాడు రాొక్షసుడు ఉగ్రదండుడు.

రాజు దుర్ముఖుడిపేరు వింటూనే భల్లూక మాంత్రికుడు అదిరిపడి, ''తలారి భల్లూకా, ఆ రాజు ఇంకా బతికే వున్నాడా? సామంతుడు సూర్యభూపతి ఎవరు? కోట లోపల యుద్ధం ఎవరెవరి మధ్య జరుగుతున్నది?'' అని అడిగాడు.

తలారిభల్లూకుడు కొద్ది మాటల్లో, తాను రాజు దుర్ముఖుడి వెంటబడి అరణ్యానికి పోయినప్పటి నుంచి, ఆ క్షణం వరకూ జరిగిందంతా చెప్పి, ''మాంత్రిక ప్రభో, ఆ రాజు మనం అనుకున్నంత దుర్మార్గుడు కాదు. తరవాత మీ ఇష్టం! ముందు నన్ను మనిషిగా మార్చండి. ఈ ఎలుగుబంటి చర్మం లోపల వేడీ, ఉక్కలదెబ్బకు తట్టుకోలేక నానా అవస్థా పడిపోతున్నాను,'' అన్నాడు.

''గురూ, పాపం, తలారిభల్లూకుడి మాట కాదనకుండి, వాడి రూపం మార్చండి,'' అన్నాడు కాళీవర్మ.


భల్లూకమాంత్రికుడు మంత్రమోగంద్ర గొడ్డలిని చేతికి తీసుకుని, ఏదో మంత్రం పఠిస్తూ, గొడ్డలిని తలారి పాదాలకు తాకించాడు. వెంటనే అతడి పాదాలు మనిషి



పాదాలుగా మారిపోయినై. తరవాత గొడ్డలిని అతడి తల వరకూ తాకించుకుంటూ పోయాడు. క్షణాల మీద తలారి భల్లూకం శరీరం అంతా మనిషిశరీరంగా మారిపోయింది గాని, తల మాత్రం భల్లూకం తలగానే మిగిలి పోయింది.

తను మామూలు మనిషినై పోయానను కున్న తలారి చప్పున భల్లూకమాంత్రికుడి ముందు సాష్టాంగపడి లేస్తూ, ''మాంత్రిక ప్రభో, ఎన్నాళ్ళకెన్నాళ్ళకు నేను తిరిగి మనిషి నయ్యాను! ప్రాణాలకెంత హాయిగా వుందో మాటలతో చెప్పటం సాధ్యం కాదు,'' అన్నాడు.

ఆ మాటలకు దొంగ నాగమల్లుతో పాటు అందరూ పెద్దగా నవ్వారు. తలారి ఆశ్చర్య పోతూ వాళ్ళకేసీ చూసేంతలో రాొక్షసుడు ఉగ్రదండుడు తన రాతిగదతో అతడి తలను తాకుతూ, ''తలారిభల్లూకా! శరీరం కంఠం



వరకూ వు నిషేదే; వు రి తల వూ టేవు టి?'' అన్నాడు.

తలారి దు ఃఖం చూ సి కాళీవర్మ జాలి పడు తూ , అతడి భు జం వీ ద చేయ్యి వేసి, ''తలారి భల్లూ కా, అంతగా విచార పడకు. వూ ంత్రిక గు రు మాతన వు ంత్ర దండాన్ని పొగొట్టు కున్నాడని తెలిసిన రాజు జితకేతు డి మంత్రి జీవగుప్తుడు ధైర్యం పుంజుకుని, వు వు్మల్ని హితం చే యూ లనే ఉద్దేశంతో సైనికుల్ని వెంటబెట్టుకుని, మా వెన్నంటి వచ్చాడు . అదు గో, దూ రాన ఆ వు ంత్రిని, వెంటవున్న సైనికుల్నీ చూడు,'' అన్నాడు.

తలారి భల్లూ కుడు తల తిప్పి, వు ంత్రి జీవగు ప్తుడూ వాళ్ళకేసి చూ సి, భయు ంతో చిన్నగా కంపించిపోతూ , ''ఆ రాజుగారి మాటేమోగాని, ఈ మంత్రి మాత్రం నిశ్చ యు ంగా నా తల తీయ్యి ంచేస్తాడు . నేను అన్ని విధాలా చిక్కుల్లో పడిపోయూ ను ,'' అన్నాడు జీరబోయ్యి న గొంతు తో.

భల్లూ క వూ ంత్రికుడు వు ంత్రమోగంద్ర గొడ్డలిని తలారికి తిరిగి ఇస్తూ, ''తలారి భల్లూకా, నీలో ధైర్యం, తెగింపు ఏమాత్రం మన్నా, ఈ వు ంత్రమోగంద్రగొడ్డలి నిన్ను అన్ని ఆపిదల ను ంచీ కాపాడు తు ంది,'' అని నడు ం ను ంచి వేళ్ళాడు తు న్న ఒర ను ంచి కత్తి దూ సి, ''వు ర్కటం దొంగిలించు కుపోయ్యి న వు ంత్ర దండం అంత శక్తి కలది కాకపోయ్యి నా, ఈ కత్తి నా ర˝ణకు చాలు ,'' అన్నాడు .

''వు రి నా దినభత్యం, నౌకరీ సి ంగతే వు టి? ఇక్కడు న్న దొంగ నాగవు ల్ల లాగా నేను , దారు లు కొట్టు కు బతికేంత నీచు ణ్ణి కాదు గదా?'' అన్నాడు తలారి భల్లూ కుడు .

అతడు వూ ట వు గించే లోపలే దొంగ నాగమల్లు కోపంతో పెద్దగా రంకె పెట్టి, కత్తిని కింద పడవేసి, ''ఒరే, ఎలు గు బంటి తలా, మనిషి శరీరపు సంకరజాతి వెధవా, నేను నీచు ణ్ణా? వు ంది వూ ర్బలం, సైన్యాల సిహా యంతో ఏ చచ్చు వెధవైనా రాజ్యాలు పాలించ వచ్చు. ఒంటరిగా అడవి దారు లు కొట్టి బతక టానికి నిజమైన శౌర్యం, ప్రతాపం కావాలి. నా కత్తి పారేశాను , నీ వు ంత్రమోగొడ్డలి కింద పెట్టి, నాతో వు ల్లయు ద్ధానికి రా,'' అంటూ జబ్బలు చరచసాగాడు .

భల్లూ కవూ ంత్రికుడు కళ్ళెర్రచేసి అందరి కేసె ఓవూ రు చూ సి, కాళీవర్మతో, ''కాళీ! ఈ బు ద్ధిహీనులకు తామెంత ప్రమాదకరస్థితిలో వున్నది అర్థమైనట్టు లేదు. అందర్నీ పట్టి శిరశ్ఛేదాలు చేసుంధు కు ఒకవైపున జితకేతు డి

వు ంత్రి పిథకాలు వేస్తున్నాడు. ఇక కోటలో రాజు ధు ర్మ ఖు డు జల్లు ంచినా లేక సావు ంతు డు జల్లు ంచినా, వు నకు వే లు కన్న కీడే ఎక్కువ కలిగే ప్రవూ దం వున్నది. వు ర్కట దుష్టుడు వాళ్ళను మన మీదికి రెచ్చగొట్టక వూ నడు," అన్నాడు.

కాళీవర్మ కోపంగా కత్తి పైకెత్తి, "మాంత్రిక గు రు మాటె ప్పింది, వి న్నారా? ఇక్కడ మీ అందరికీ నాయకు డెవరో తెలుసుకున్నారా?" అన్నారు.


ఒక్క రా ిస్తు డు ఉగ్రదండు డు తప్ప వు గతా వాళ్ళందరూ, "కాళీవర్మకూ, జై" అంటూ కేక పేట్టారు.

కాళీవర్మ త ప్తిగా తలాడించి, రా ిస్తు డు ఉగ్రదండు ణ్ణి సివ్ పీంచబోయే ంతలో వు ంత్రి జీవగు ప్తుడి దగ్గరను ంచి ఒక అశ్వికుడు కత్తిని తలకిందు లు గా పిట్టు కుని, వేగంగా వాళ్ళ దగ్గరకు వచ్చి గు ర్రాన్ని ఆపి, "జితకేత వు హా రాజుగారి వు ంత్రి జీవగు ప్తుడు ను ంచి ఒక వు ఖ్య సిందేశం తెచ్చాను," అన్నాడు.

"ఓహో, అందు కా కత్తిని తలకిందు లు గా పిట్టు కున్నది! వు ంచిది, ఏవి టా సిందేశం?" అన్నాడు కాళీవర్మ.

"ఇక్కడ వున్న నగర ప్రధాన తలారిని వెంటనే తన సివు ానికి రావలసీందిగా వు ంత్రిగారు ఆజ్ఞాపిస్తున్నారు. వచ్చేటప్పుడు రాజుగారివల్ల శిరశ్ఛేద శి ి పొంది, తప్పించు కు తిరు గు తు న్న కాళీవర్మ అనే నేరస్థు ణ్ణి బంధించి వెంట తీసుకురవు న్నారు," అన్నాడు వు ంత్రి జీవగు ప్తుడి అశ్వసైనికుడు.

ఆ వూ టలకు భల్లూ క వూ ంత్రికుడు చిన్నగా నవ్వి, "ఏం, తలారి భల్లూ కా, వు ంత్రి గారి ఆజ్ఞ విన్నావా? ఏం చేయ బోతు న్నావు?" అని అడిగాడు.



తలారి భల్లూకుడు ఏమి చేయటానికీ తోచనివాడిలా తల వంచుకు మైనుకుని, తరవాత తల ఎత్తి, ''కాళీవర్మ దొరా, ఏమిటి మీ ఆజ్ఞ? ఈ భల్లూకం తలతో నేను చంద్రశిలానగరం పోవటం అంటే, అక్కడ వీధి పిల్లలచేత రాళ్ళ దెబ్బలు తిని ప్రాణాలు పోగొట్టుకోవటమే అవుతుంది,'' అన్నాడు.


కాళీవర్మ కత్తితో తలారి భల్లూకుణ్ణి మృదుమగా తాకి, ''తలారి భల్లూకా, నీ స్వామి భక్తి మెచ్చదగింది. మనం ముందు ఈ కోటలో ప్రవేశించి, మారణహోమం సాగించే పని... కోపటంతో పాటు, ఇప్పటికే మించి పోకపోతే, ఆ రాజు ధుర్ముఖుడి ప్రాణాలు కూడా కాపాడాలి. రాజు జితకేతుడితో పోల్చితే, ధుర్ముఖుడు అన్నివిధాలా ఉత్తముడుగా కనిపిస్తున్నాడు. ఇక మంత్రి జీవగుప్తుడి మాటకు ఇవ్వవలసిన జవాబు మాట! గండ్రగొడ్డలితో అతడి తల నరుకుతావో లేక అతడి కత్తిని రెండుగా విరిచి, ఇక్కడి నుంచి తరిమేస్తావో అదంతా నీ ఇష్టం!'' అన్నాడు.

ఆ మరుక్షణం తలారి భల్లూకుడు, ''దిరిశెనవన, భైరవా!'' అంటూ భీకరంగా అరుస్తూనే కుప్పించి ముందుకు దూకి, అతడి చేతిలోని కత్తిని లాక్కుని, ముక్కలు విరిచి, ముక్కలను దూరంగా విసిరివేస్తూ, ''ఒరే, దూతాధమా! నేను జితకేతరాజుగారి ఉప్పు తిన్నదానికీ, నగరప్రధాన తలారిగా శిక్షల తలలు నరికి చేసీనాంతవరకూ, వెల్లు! మర్యాదగా మంత్రి జీవగుప్తుడు ఇక్కడి నుంచి వెంటనే వెళ్ళకపోతే, అతడి తలను దిరిశెనవన భైరవుడికి బలి చేస్తానని చెప్పు!'' అన్నాడు.

జీవగుప్తుడు దూత ఒక చావ కేక పెట్టి, గుర్రాన్ని వెనుదిప్పి పరిగెత్తించేంతలో, బంధింపబడివున్న కోట ద్వారాలవైపు నుంచి ఫెళఫెళమంటూ పెద్ద ధ్వనితో పాటు, ''కాళీవర్మకూ, జై!'' అన్న కేకలు వినిపించినై.

భల్లూకమంత్రికుడితో పాటు అందరూ ఆశ్చర్యంగా అటు కేసి తలలు తిప్పి చూశారు. కోట ద్వారాలు భగభగమని కాలిపోతున్నవి. వాటిముందు ఆటవికుడూ, దొంగనాగమల్లూ, అతడి ఇద్దరు అనుచరులూ మండుతున్న ఎండుకట్టెలు ఎత్తి పట్టుకుని ఉత్సాహంగా గంతులు వేస్తున్నారు. -(ఇంకావుంది)





కోపిష్టిముని

పట్టు వదలని విక్రమార్కుడు చెట్టు వద్దకు తిరిగివెళ్ళి, చెట్టుపై నుంచి శవాన్ని దించి భుజాన వేసుకుని, ఎప్పటిలాగే మౌనంగా శ్మశానం కేసి నడవసాగాడు. అప్పుడు శవంలోని బేతాళుడు, "రాజా, ఎన్నో శ్రమలకోర్చి చేస్తున్న ప్రయత్నం, ప్రతి ఒక్కసారీ భంగపడుతున్నా సడలని నీ పట్టుదలా, ఓర్పూ నన్ను ఆశ్చర్యపరుస్తున్నవి. నువ్వు సాధించదలచింది అత్యంత కఠినమైన కార్యమన్నదాంట్లో సందేహం లేదు. ఐతే, ఇందుకు నిన్ను ప్రోత్సహించిన వ్యక్తి సాటివాడా లేక నువ్వు అత్యంత భక్తిగౌరవాలు చూపే ఏ గురువో అయి ఉంటాడా అన్న అనుమానం కలుగుతున్నది. కొందరు ఉన్నత వ్యక్తులు సందర్భాన్ని బట్టి తాము



చెప్పదలచిన దాన్ని నర్మగర్భంగా, హితవచన ప్రాయంగా చెబుతూంటారు. అది విన్నవారికి తమ తమ వివేకాన్ని బట్టి అర్థమవుతూ ఉంటుంది. ఇందుకు ఉదాహరణగా, ఒక కోపిష్టి ముని కథ చెబుతాను, శ్రమ తెలియకుండా, విను,'' అంటూ ఇలా చెప్పసాగాడు:

పూర్వం ఒక అడవిలో సుతీక్ష్ణుడనే వాడు తపోసాధన చేస్తూండేవాడు. ఒకసారి ఇద్దరు కోయ వాళ్ళు అడవి అంతా తిరిగి తిరిగి ఏమీ దొరక్క అలసిపోయి, ముని ఉన్న చోటుకు వచ్చి కూర్చున్నారు. అంతలో ఒకడికి శోష వచ్చి పడిపోయాడు. రెండో కోయవాడు ఏంచేయాలో తెలియక మునిని సాయం అడిగాడు. ముని బదులివ్వకపోతే పిట్టి కుదిపాడు.

ముని కళ్ళు తెరిచి కోపంగా వాడివంక చూసి, భస్మమైపొమ్మని శపించాడు. అంతే, ఆ కోయ వాడు బూడిదగా మారిపోయాడు.

అప్పటికి శాంతించిన ముని, రెండో కోయ వాడికి స్పృహ తెప్పించి, జరిగింది చెప్పి, "నేను శపించగలను కానీ, శాపాన్ని ఉపసంహరించ లేను. నీ మనిషి ప్రక్కనే బూడిదను జాగ్రత్త చేసివుంచు. నేను నా గురువు దగ్గరకు వెళ్ళి, శాపం ఉపసంహరించేందుకు ఏంచేయాలో తెలుసుకుని వస్తాను,'' అంటూ అక్కణ్ణించి ప్రయాణమయ్యాడు.

సుతీక్ష్ణుడు వారం రోజులు ప్రయాణం చేసి, మరో అడవిలో ఉన్న తన గురువు శాంతుణ్ణి కలుసుకుని విషయం చెప్పాడు. అంతా విన్న శాంతుడు, "నాయనా! ఈ కోపమే తన శత్రువంటారు. నీ కోపం నీ తపోబలాన్ని హరించివేస్తుంది. శాంతం అలవర్చుకుంటే నీకు తప్పక మేలు జరుగుతుంది. శాపించాక మిగిలిన నీ తపోబలాన్నంతా ధార పోస్తే, ఆ కోయ వాడు తిరిగి జీవిస్తాడు,'' అని చెప్పాడు.

ఇందుకు సుతీక్ష్ణుడు దుఃఖపడి, మరేదైనా ఉపాయముంటే చెప్పమన్నాడు. అప్పుడు శాంతుడు, "విష్ణుపురంలో వృషభుడనే సామాన్య గృహస్థు ఉన్నాడు. ఆయన తను చేసిన మంచిపన్ని కొంత ధారపోసినా, ఆ కోయ వాడు బతుకుతాడు. నీవు ఆయన వద్దకు వెళ్ళు,'' అన్నాడు.

సుతీక్ష్ణుడు వెంటనే విష్ణుపురానికి బయల్దేరాడు. దారిలో ఆయనకు కొందరు యువతులు వనవిహారం చేస్తూ కనిపించారు. వారిలో ఒకామె అద్భుత సౌందర్యవతి. సుతీక్ష్ణుడు కాసేపు ఆమెను అబ్బురంగా చూస్తూవుండి పోయాడు.

ఆ యువతి, విశ్వామిత్రుడి గడ్డాన్నీ, తీవ్రమైన చూపులనూ చీదరించుకుని, ''అడవిలో ముక్కు మూసుకుని తపస్సు చేయాల్సిన నీకు, నా అందం చూడాలనిపిస్తోందా?'' అన్నది.


దాంతో మునికి కోపం వచ్చి, ''నీ అందం నీకు మహా గర్వకారణమైంది! ఈ క్షణం నుంచీ కురూపివికా,'' అంటూ శపించాడు. ఆ యువతి వెంటనే కురూపిగా మారిపోయి, తనకు పట్టిన దుర్గతికి వెక్కి వెక్కి ఏడ్చింది.


తర్వాత విశ్వామిత్రుడు విష్ణుపురం చేరుకున్నాడు. ఆయన దారిలో కనిపించిన ఓ యువకుణ్ణి పిలకరించి, మాధవుడింటికి దారి అడిగాడు. వాడాయన్ను ఎగాదిగా చూసి, ''మాధవుడి కూతురు మహాసౌందర్యవతి. ఆమెను నేను ప్రేమిస్తున్నాను. ఆమె కోసం మునులంతవాళ్ళు కూడా తపస్సు మానుకుని వచ్చి పెళ్ళాడగోరుతున్నారని తెలిసింది. నువ్వు అలాంటి వాడివే అయితే, నీ ప్రాణం తీస్తాను; జాగ్రత్త!'' అని హెచ్చరించాడు.

విశ్వామిత్రుడు ఎక్కడ లేని కోపంతో, వాడికి మాటపడిపోవాలని శపించాడు. చివరికాయన మాధవుడి ఇల్లు చేరుకునే సరికి, ఇంటి అరుగు మీద కూర్చున్న మాధవుడు, ఆయన్ను ఆప్యాయంగా పిలకరించి, ''విశ్వామిత్రముని మీరే గదా?'' అన్నాడు.

విశ్వామిత్రుడు, ఆయనకు నమస్కరించి, ''తమరు మహాత్ములని విశ్వామిత్రముని సెలవిచ్చారు. మీ దర్శనభాగ్యం, నా అదృష్టం,'' అన్నాడు.

ఇంతలో, లోపల్నుంచి ఓ అందమైన యువతి వచ్చి, ఆయన ముందు చిన్న చాపి





పిరచింది. దాని వీ ద పినసికాయ్ను పేట్టి, కత్తిని వూ ధమడికి అందించింది. తర్వాత, ఒకసారి వి తీ(మణ్ణి చూసీ చేతు లు జోడించి వెళ్ళిపోయింది. మాధవుడు పినసికాయ చెక్కడం ప్రారంభించాడు.

తన గురువు సుశాంతుడి మెప్పుపొందిన వూ ధమణ్రు ఏంచేసీ మిణ్యాత్మ ్మడయ్యా ్యడోనని వి తీ(మడికి కుతూ హిలంగామాది. అందు కని ఆయ్ న, వూ ధమణ్రు ఏం చేస్తాడో తెలు సి కో గోరాడు . ''పొద్దున్నే లేస్తాన్ . శు చిగా, శు భ్రంగా మాటాన్ . ఇంటి పిన్ల లూ , బయ్ టి పనులూ చేస్తాను. చేతనైనుతలో నలుగురికీ సాయ్ పిడతాన్ . తీర్ బడి దొరికినప్పిడు వు ంచి గ్రంథాలు చదు మణాన్ . వేళకు నిద్ర పొతాన్ . కోపం, ఆవేశం, ఉద్రేకం రాకుండా వు నసు న్ ప్రశాంతంగా మాచ్ కుంటాన్ ,'' అన్నాడు వూ ధమణ్రు .

అయ్ న దినచర్యలో దైవపూజ, ధ్యానం లేకపొవడం గవు నించిన వి తీ(మణాశ్చర్య పడి, ''మరి రోజుకొక్కసారైనా దేవుణ్ణి స్మరిం చరా?'' అని అడిగాడు .

''దేవుణ్రు వేరే ఎక్కడు న్నాడు ? నాలోనూ, నాసొటి వు ను షి ల్లోనూ వుణ్న దేవుడికి వేరే ప్రార్థనలు దేనికి? వు నం నలు గు రికీ వు ంచి చేస్తూ, సంతోషంగా వుంటే, అదే దైవ ప్రార్థన, తపిస్సు ,'' అన్నాడు వూ ధమణ్రు .

అది వింటూనేవి తీ(మణ్రు కోపంగా, ''న వ్యూ నన్ను పరిహాసం చేస్తున్నామానే్ర చేు తపిస్సు వ ధా అనే కదా నీ ఉద్దేశ్యం?'' అన్నాడు .

''అయ్యా్య! నేను నా గు రించి చెప్పాను. తమ గురించి చెప్పలేదు. నాకు సంబంధించి నంతవరకూ తపిస్సు వ ధా!'' అన్నాడు వూ ధమణ్రు .

వి తీ(మణ్రు కోపం పిట్టలేక, ''నీ వంటి నాస్తికుడిని ా ఉంచకూడదు . న వ్వూ ఈ ాణంను ంచీ కదలలేక, చూ పొనక రోగిష్టివై వు ంచాన పిడిమాడు ,'' అన్నాడు .


అయి తే, వూ ధమడికి ఏ వీ కాలేదు . ఆయ్ న పినసికాయ్ ను పోట్నుగా వూ ర్చు తూ నే, ''అయ్యా్య! తవు రు తపోధను లు . తవు వంటివారికి కోపం తెప్పించానంటే, అది నా తప్పే. వీ రు నా వీ ద కోపం తగ్గించు కోండి. ఒక్కసారిగా ఎవరూ వూ రిపోలేరు కదా!'' అన్నాడు .

వి తీ(మడికి ఏవు నాలో తెలియ్ లేదు . ఆయన ఖిన్నవదనుడై, ''నా శాపం నీమీద పిని చేయ్ లేదు . నా తపిస్సు వ ధా. నీవే నాకంటే గొప్పివాడివనిపిస్తొంది,'' అన్నాడు .

''లేదు , స్వామీ ! మీ ద ష్టిలోతప్పు చేసిన వారిని, తవు రు తపోబలంతో శిక్షించాలను కుంటారు . అందు వల్ల మీ తపోబలం తరిగి పోతు ంది. ఇంతవరకూ మీ రోకోయు వాణ్ణి బూ డిద చేశారు . ఓ అందగత్తెను కురూపిగా వూ ర్చారు . ఓ యు వకుడి వూ ట పోగొట్టారు . అందు వల్ల మీ తపోబలం పై ర్తిగా తరిగి పోయి ంది. ఇప్పుడు అసలు విషయు ం మీ కు చెబుతాను. తవు రు శపించిన వారిని శాప విము క్తుల్ని చేయు డం కోసం, నావంటి సావూ న్య ుడి పుణ్యాన్ని కోరివచ్చారు . మీ కోరిక తీరే దాకా నన్నే శాపివ్మూ ఏమీ చేయు లేరు . ఇప్పుడు మీ కోరిక తీరింది. మీ రు శపించినవారంతా ఇప్పుడు వూ వూ లు వు ను షు లయ్యా రు . కావాలంటే ఇప్పుడు మీ రు నన్ను శపించి, మీ శక్తిని పరీక్షించు కోండి!'' అన్నాడు వూ ధవుడు వినయు ంగా.

సు తీవ్రుడు , వూ ధవుణ్ణి శపించలేదు . ఆయు న తిరు గు ప్రయా ణవ్రుదారిలో, తనవల్ల శాపం పొందినవారందరూ యు థాప్రకారం వూ రిపోవడం చూ సి ఆశ్చర్యపోయూ డు . ఆయు న సు శాంతు ణ్ణి కలు సు కుని, తన అను భవం చెప్పి, ఇలా ఎందుకు జరిగిందని అడిగాడు.

దానికి సు శాంతు డు , ''తపోశక్తి గొప్పదే. అయి తే, క్రవు శిక్షణ పాటిస్తూ , బాధ్యతలు నిర్వహిస్తూ , పరోపకార గు ణం కలిగిఉన్న సావూ న్య ుడి పుణ్యం, నీవంటి కోపిష్టి తపః సాధకుడి తపోబలంకంటే గొప్పది. సావూ న్య ుడు పుణ్యాత్ముడైతే అతడికి శపించే శక్తి ఉండదు కాబట్టి, అతడివల్ల ఇతరు లకు హాని ఉండదు ,'' అన్నాడు .



''వు రి వూ ధవుడు శాపగ్రస్తు లను కాపా డ్డానికి తన పుణ్యం ధారపోశాడు . ఆయు న పుణ్యం కూడా తరిగి పోయి వుండాలి ంది. పోయి న పుణ్యం తిరిగి సంపాదించడానికి, వు ళ్ళీ ఆయు నకు ఎంతకాలం పడు తు ంది?'' అని అడిగాడు సు తీవ్రుడు .

సు తీవ్రుడి ప్రశ్నకు సు శాంతు డు చిన్నగా నవ్వి, ''ఒకరి తప్పును సరిదిద్దేందు కు తన పుణ్యాన్ని ధారపోయు డం చాలా గొప్ప పుణ్యం. అందు వల్ల, నీ కారణంగా వూ ధవుడి పుణ్యం వు రింతగా పెరిగింది. ఆయు న పుణ్యాన్ని ధారపోయు వలసి వచ్చినందు కు, నీ పాపం వు రికాస్త పెరిగింది!'' అన్నాడు .

ఆవెంటనే సుతీవ్రుడు అక్కడి నుంచి బయు ల్దేరు తూ , ''గు రు వర్యా! పోయి న తపి శ్శక్తినీ, చు ట్టు కున్న పాపాన్నీ పరిహారంచేసు కునేందు కు, నేనిప్పుడే నా పై ర్వస్థానానికి

పాల్పు తిరిగి తపస్సు ప్రారంభిస్తాను," అన్నాడు.

బేతాళుడు ఈ కథ చెప్పి, "రాజా, సుశాంతుడు, సుతీవ్రుడి ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాల్లో, అతడు తపస్సు చేసి దైవానుగ్రహం పొందాలనుకోవడం వృథా శ్రమ అన్న సూచన వున్నది. అతడు ఏనాటికైనా తన కోపాన్ని అదుపులో పెట్టుకోగలగడం పూర్తిగా అనుమానాస్పదం. ఆ కారణం వల్లనే సుశాంతుడు, సుతీవ్రుణ్ణి ఎంతో పుణ్యాత్ముడైన గృహస్థు మాధవయ్య ఇంటికి పంపాడు. అక్కడ తపస్సు చేయని మాధవయ్యలోని అద్భుత శక్తులు చూసీ కూడా, సుతీవ్రుడు తిరిగి తపస్సు చేయడానికి బయలుదేరడం, ఏదో అవివేకంలా తోస్తున్నది. సుశాంతుడు, అతడికి నువ్వు తపస్సు చేసేందుకు అర్హుడివి కాదు, గృహస్థాశ్రమం స్వీకరించు అని, సూచనప్రాయంగా, నర్మగర్భంగా కాక, సూటిగా చెప్పివుంటే బావుండేది కదా? సుశాంతుడు అలా ఎందుకు చేయలేదు? ఈ సందేహాలకు సమాధానం తెలిసీ కూడా చెప్పకపోయావో, నీ తల పగిలిపోతుంది," అన్నాడు.

దానికి విక్రమార్కుడు, "సుతీవ్రుడిది ప్రధానంగా తామసిగుణం. అలాంటి వాళ్ళు తపస్సు చేయడానికే కాదు, ఎన్నో ఒడిదుడుకులకు కారణమయ్యే గృహస్థ జీవితానికి కూడా అంతగా సమర్థులు కారు. సుతీవ్రుడు, మాధవయ్యతో ప్రవర్తించిన తీరు విన్నాక, సుశాంతుడికి అతణ్ణి గృహస్థుగా మారమని ఆదేశించడం ఇంగితం కాదనిపించింది. అందువల్లనే, సూచనగా చెప్పి, నిర్ణయం అతడికే వదిలేశాడు. పైగా, సుతీవ్రుడు మొదట అహంకారిగానూ, కోపిష్ఠిగానూ ఉన్నప్పటికీ, ఆ తరవాత అవి తనకు ఎంతటి హాని చేయగలవో అనుభవపూర్వకంగా గ్రహించాడు. తనలోని లోపాన్ని సరిదిద్దుకోవాలనుకున్నాడు. అతనిలోని అహంకారం, కోపం, తామసిగుణం నశించి సాత్విక స్వభావం ఏర్పడింది. అందువల్లే మళ్ళీ తపస్సు చేయడానికి బయలుదేరాడు," అన్నాడు.


రాజుకు ఈ విధంగా మౌనభంగం కలగగానే, బేతాళుడు శవంతో సహా మాయమై, తిరిగి చెట్టెక్కాడు. – (కల్పితం)

[ఆధారం : "వసుంధర" రచన]



పాఠకులకు కథల పోటీ
ఉత్తమ రచనకు రూ. 250 బహుమతి

ఈ కింది కథను చదవండి:



పేరుమోసిన బందిపోటును చాకచక్యంతో పట్టి బంధించిన కావిలా భటుడికి బంగారు ఉంగరం ఇచ్చి సత్కరించాడు రాజు రవితేజవర్మ. కొన్ని వారాలు గడిచాయి. కొన్నాళ్ళ క్రితం పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడొకడు, ఒక పసివాడి మెడ నుంచి హారం దొంగిలిస్తున్న ఒక దుండగుణ్ణి చూడగానే, "దొంగ! దొంగ!" అని అరిచాడు. ఆ దారినే వెళుతూన్న కొందరు, దొంగను పట్టి బంధించి రాజుకు అప్పగించారు. రాజు ఉపాధ్యాయుణ్ణి వజ్రాలహారంతో సత్కరించాడు.

మరునాడు కొలువు తీరిన రాజును ఒక సభికుడు, "ప్రభు మన్నించాలి. భయంకరుడైన బందిపోటును పట్టి బంధించిన కాపిలాభటుణ్ణి కేవలం ఉంగరంతో సత్కరించిన తమరు, దొంగను చూసి కేకలు పెట్టిన ఉపాధ్యాయుడికి వజ్రాలహారం బహూకరించారు కదా? ఎందుకింత వివక్ష పాటించారో ఎంత ఆలోచించినా అంతుబట్టడం లేదు," అన్నాడు.

దానికి రాజు ఇచ్చిన సమాధానం ఏమిటి?

కథను పూర్తి చేసేముందు ఈ అంశాలను గుర్తుంచుకోండి:

- రాజు నిజంగానే, కాపిలాభటుడు, ఉపాధ్యాయుడి మధ్య వివక్ష పాటించాడా?
- అయిన వివక్ష చూపింది బందిపోటు, దుండగుడి మధ్యా? కాపిలాభటుడు, ఉపాధ్యాయుడి మధ్యా?

100-150 మాటలతో కథను ముగింపుతో, చక్కని పేరు పెట్టి మాకు పంపండి. కవరు మీద 'కథల పోటీ'కి అని రాయండి. కింది కూపన్‌ను తప్పక జతచేయండి.

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: నవంబర్ 30, 2004

పేరు ______________________ వయసు ______ పుట్టిన తేదీ __________

పాఠశాల ____________________________ తరగతి ______________

ఇంటి చిరునామా ____

____

____________________________________ పిన్‌కోడ్ ____________

తల్లి/తండ్రి సంతకం   విద్యార్థి/విద్యార్థిని సంతకం

చందమామ ఇండియా లిమిటెడ్
82, డిఫెన్స్ ఆఫీసర్స్ కాలనీ, ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097

విదేశ పూర్వగాథలు (ఫ్రాన్స్)

ఏడోరోజు

దాదాపు రెండువేల సంవత్సరాలకు పూర్వం బ్రిటానీ నగర సరిహద్దులో వెలసిన చిన్న కొండ మీద అందమైన భవనం ఉండేది. ఆ కొండ కవతల పెద్దపెద్ద నల్ల బండరాళ్ళతో నిండిన సముద్రం ఉండేది. సగం నీళ్ళల్లో మునిగిన ఆ బండలు కొన్ని ఆకాశంలో తేలే మేఘాల కేసి గురిపెట్టిన పెద్ద పెద్ద ఖడ్గాల్లాగానూ, గదల్లాగానూ కనిపించేవి. కొండమీది భవనంలో సముద్రం వైపుగా వున్న కిటికీ వద్ద కూర్చుని డోరిజెన అనే ఓ అందాల యువతి తదేకంగా చూస్తూ గంటల తరబడి గడిపేది.

ఆమె అలా చూస్తూ కూర్చోవడానికి కారణం ఆమెకు సముద్రమంటే ఇష్టమూ అంటే అదేం కాదు. చెప్పాలంటే చెప్పరానంత భయం కూడా. మరెందుకలా చూస్తున్నది? సాహసి ప్రియుడైన ఆమె భర్త ఆర్వార్ సుదూరంలోని ఒక దీవికి వెళ్ళాడు. ఆయన తిరిగి వచ్చేప్పుడు ఆయన ప్రయాణం చేస్తున్న ఓడ దారితప్పి, రాకాసి బండలకేసి గుద్దుకుంటుందేమో నన్న భయంతో ఆమె అలా చూస్తూ కూర్చుంటుంది.

ఆమె భర్త ప్రయాణం కట్టిన దీవికి వెళ్ళి రావడానికి ఒక సంవత్సరం కన్నా ఎక్కువ కాలం పట్టదంటారు. మరి ఆయన వెళ్ళి రెండు సంవత్సరాలు గడిచిపోయింది. ఆయన నుంచి ఎలాంటి సమాచారమూ లేదు. సముద్రపు దొంగల బారిన పడిగానీ, వారు వెళ్ళిన దీవులోని దోపిడీదొంగలకు చిక్కిగానీ, ఆర్వేర్ ఆయన అనుచరులు హతులైపోయి ఉంటారనీ, లేదా వాళ్ళు ప్రయాణం చేసిన ఓడ సముద్రంలో మునిగిపోయి ఉంటుందనీ నలుగురూ నాలుగు విధాలుగా చెప్పుకోసాగారు.

బ్రిటానీ నగరంలోనే ఆరీలియస్ అనే ఒక ధనిక యువకుడు ఉండేవాడు. అతడు డోరిజెనను పెళ్ళికాక మునుపు తను పెళ్ళాడేందుకు ప్రయత్నించి విఫలుడయ్యాడు. ఇప్పుడు ఆమె భర్త ఆర్వేర్ ఆచూకీ తెలియలేదు. ఇక మీదట అతడు వచ్చే అవకాశం కూడా లేదు గనక, ఇప్పుడు తనను పెళ్ళాడమని కోరాడు. ఆరీలియస్, అంటే డోరిజెనకు ఏహ్యాభావం ఉండేది.



అయి నా అతడు ధనమూ, పలుకుబడీ గలిగిన రాచకుటుంబానికి చెందినవాడు. అందువల్ల తన మనసులోని మాటను నిర్మొహమాటంగా చెప్పలేక పోయింది. దాన్ని అతడు ఆసరాగా తీసుకుని మరీమరీ వేధించసాగాడు.

ఒకనాడు డోరిజెన దామినున్న ఆలయానికి వెళ్ళింది. అక్కడ ఎదురుపడ్డ అరీలియస్, "డోరిజెన, నీ కోసం ఎలాంటి త్యాగానికైనా వెనుకాడను. నువ్వు నన్ను పెళ్ళాడతానంటే, నువ్వు ఏం చేయమన్నా చేస్తాను," అన్నాడు.


అతడు మునుముందు తనకు ముఖం చూపలేని విధంగా గట్టిగా సమాధానం చెప్పాలనుకుని డోరిజెన ఆగ్రహంతో ఆలోచించింది. "అరీలియస్, నన్ను పెళ్ళాడడానికి నువ్వేమైనా చేస్తావా? అయితే, సముద్ర తీరంలో మన్నరాలసి బండలన్నింటినీ తొలగించగలవా?" అని అడిగింది డోరిజెన.

"తప్పకుండా! అయితే, నేను వాటిని తొలగించిన ఏడు రోజులలోగా నన్ను పెళ్ళాడతానని నువ్వు ప్రమాణం చేయాలి!" అన్నాడు అరీలియస్ ఉత్సాహంగా.

"అలాగే, ప్రమాణం చేస్తున్నాను," అన్నది డోరిజెన, వాడి పీడను వదిలించుకుంటే చాలు నన్న తొందరపాటుతో.

"ఈ ఆలయంలోపల చేసిన ప్రమాణాన్ని తప్పక పాటించాలి. అలా పాటించక, మాట తప్పిన వారి కుటుంబమంతా శాశ్వత నరకం పాలవుతుంది. తాతముత్తాతల ఆత్మలకు కూడా అదే గతి తప్పదు. ఆ సంగతి నీకు తెలుసును కుంటాను. మరిచిపోవద్దు," అంటూ అక్కడి నుంచి వెళ్ళిపోయాడు అరీలియస్.

ఆమాట వినగానే డోరిజెన భయంతో ఒక్క క్షణం ఉలిక్కి పడింది. ఆ సంగతి తెలియక తొందరపడ్డానా అని కలవరపడింది. అయినా



తను పెట్టిన షరతును నెరవేర్చడానికి మానవమాత్రులకు సాధ్యం కాదన్న విషయం గుర్తుకు రావడంతో చిన్నగా నవ్వుకుంటూ ఆలయం నుంచి వెలుపలికి వచ్చింది.

తన భవనం చేరిన అరీలియస్ ఈ విషయం గురించి తీవ్రంగా ఆలోచించసాగాడు. ముఖం నుంచి చిరునవ్వు మాయమయింది. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడం ఎలా? నిద్రాహారాలు మాని ఆలోచించాడు. సన్నిహితులనూ, శ్రేయోభిలాషులనూ సంప్రదించాడు. "ఏమిటీ పిచ్చి? నీ నుంచి తప్పించుకోవడానికి ఆమె ఆ షరతు విధించిందని అర్థం కావడం లేదా?" అని హితమచెప్పారు మిత్రులు.

ఇది అతని మొండితనాన్ని మరింత పెంచింది. తనను మభ్యపెట్టి మోసం చేయడానికి చూస్తుందా? ఆమెనెలాగైనా తనతో పెళ్ళికి ఒప్పించి తీరాలి!

అతడిసన్నిహితుడొకడికి మాయలు మంత్రాలు తెలుసు. ఆ స్నేహితుడి ద్వారా వెయ్యిమైళ్ళ



కావల ఒక గుహిలో ఉంటూ న్న వు హావూ ంత్రి కుణ్ణి గు రంచి తెలు సి కున్నాడు . అప్పిటికప్పిడే బయు లు దేరి కొన్ని రోజుల ప్రయూ ణానంతరం గు హిలోని వూ ంత్రికుణ్ణి దర్శించి, బ్రిటానీకి వెంటబెట్టుకుని వచ్చాడు. ప్రమాద భరితమైన సివు ద్ర తీరాన్ని పరిశీలించిన వూ ంత్రికుడు , ''ఏటిని నిర్మూ ్మలించడం అసాధ్యం. అయి తే, ఈ బండలు ఏడు రోజుల పాటు కనిపించకుండా ఒక వూ యు ను సి ష్టించగలను ,'' అన్నాడు .

''ఆహా! అది చాలు నా పంతం నెగ్గి కోరిక తీర డానికి!'' అన్నాడు అరీలియు ఐ అవు తానందంగా.

వూ ంత్రికుడు కళ్ళు వూ సి కుని చేతు లు ఊపుతూ ఏవో విచిత్ర శబ్దాలు పుట్టించాడు . వు రు ´ఐవే సివు ద్ర తీరంలోని బండలు అదృశ్యమై పోయాయి! అరీలియస్ పరిగెత్తి కొండ వద్దకు వెళ్ళి డోరిజెనను గట్టిగా పీలి చాడు . అయి తే, ఆ కేఽవిని భవనం వు ంచి ఆవె భర్త ఆర్వేర్ వెలు పిలికి వచ్చాడు . అరీలియు ఐ వూ ంత్రికుణ్ణి వెవు కున్కంటూ వెళ్ళిన సమయంలో ఆర్వేర్ తిరిగి వచ్చేశాడు.

''వి త్రవూ , అరీలియు ఐ , బావున్నావా? ను వ్వేదో బండలను నిర్మూలిస్తానని వూ ట ఇచ్చా వట. వింతగా మాది. అయి నా, నేను లేనప్పిత్రు డోరిజెనకు నీ వూ టలతో కాస్త వినోదం కలిగించి నందు కు క తజ్ఞతలు ,'' అన్నాడు ఆర్వేర్ నవ్వుతూ .

''ఏవు టీ, నా వూ టలు వింతగా ఉన్నాయూ ? ఒక్కసారి సివు ద్రం కేసీ చూ డు . నీకే తెలు స్తుంది,'' అన్నాడు అరీలియు ఐ ఆగ్రిహాంతో.

ఆ సివు యూ నికి భవనంలోను న్న డోరిజెన కూడా వెలుపలికి వచ్చింది. భార్యా భర్తలిద్దరూ ఒక్కసారిగా సివు ద్రం కేసీ చూ శారు . అక్కడ ఒక్క బండ కూడా కనిపించకపావడంతో దిగ్భ్రాంతి చెందారు. వారి ముఖాలు వెలవెల బోయూ యి . డోరిజెన నిలబడలేక వూ లికింద పడింది. కొంతసేపటికి ఆవు కు స్పి హివచ్చాక, ''ను వ్వూ చెప్పినట్టు అసాధ్యాన్ని సాధించి చూ పాను . వు రినన్ను ఎప్పిడు పేళ్ళాడతావూ?'' అని గద్దించాడు అరీలియు ఐ.

''డోరిజెన, ఇచ్చిన వూ టను నిలు పుకోవడం ప్రాణాల కన్నా విలువైనది. మనం వూ ట తప్పి, వు న తాతవు త్తాతల ఆత్మలను నరకయూ త నల పాలు చేయు డం భావ్యం కాదు ,'' అన్నాడు ఆర్వేర్.

డోరిజెన నోట వూ ట రాలేదు . శిలాప్రితివు లా నిలబడి పోయి ంది. ఆ తరవాత కొంతసేపటికి తేరుకుని, ''బండలు అదృశ్యమైన ఏడు రోజు లలోగానే నిన్ను నేను పేళ్ళాడతానని వూ ట ఇచ్చాను . ఏడో రోజే పేళ్ళాడగలను . అంతకు వు ందు కాదు ,'' అన్నది.

ఆమె నిర్ణయానికి అడ్డు చెప్పలేక పోయాడు అరీలియుస. ఈ వూ యు ఏడు రోజులు కొన సాగు తుంది గనక భయుం లేదను కున్నాడు. ఏడో రోజు పెళ్ళికాగానే, డోరిజెనతో కలిసి స్వ దూ ర ప్రాంతంలోని మరో నగరానికి వెళదామని పథకం వేసు కున్నాడు.

ఆ రోజున ంచే ఆకాశం వే ఘా వ తం కాసా గింది. ఏడోరోజు గాఢాంధకారం కవ్ము కుని ఉరుములతో, మెరుపులతో కుంభవ ష్టి అరంభ వు య్యింది. ఇళ్ళ ను ంచి ఎవరూ వెలుపలికి అడు గు పెట్టలేకపోయా రు. తు ఫాను గాడ్పు లతో ప్రక తి బీభత్సం సి ష్టిం చింది. అలయా లలో పూ జలు ఆగిపోయా య్యు. అరీలియుస తన పెళ్ళికూతు రు ను తెచ్చుకోవాలని పెలు వూ ర్ల బయు లు దేరాడు. కాని ప్రతికూల వాతావరణం కారణంగా గు ర్రాలు బెదర డంతో వాహనం ముందుకు సాగక వెనుతిరగవలసి వచ్చింది. అలా ఏడోరోజు గడిచి పొయ్యింది. వు రు నాడు తెల్లవారగానే ఆకాశం నిర్మలంగా కనిపించింది. డోరజెన్‌ను ఎలాగైనా తీసుకుపోయి, అల యు ంలో పెళ్ళాడేద్దాపు స్న ఆశ చావక, అరీలి యుస కొండ దగ్గరికి వచ్చాడు.

డోరిజెన కూడా అప్పటికే సిద్ధంగా ఉంది. ఆర్వేర్ ఆమెకు కన్నీళ్ళతో వీడుకోలు పలికాడు.

అయ్యి నా, అంతలోనే అరీలియుస కంగారు పడసాగాడు. సిత్యసింధు లైన డోరిజెన, ఆర్వేర్ దంపతు ల శక్తి వు ుందు బండలు లేనట్టు వూ యు కల్పించిన అతడు నిలబడలేక గడగడ లాడసాగాడు.

హఠాత్తు గా ఉరు వు ు ఉరివు సపు ద్ర తీరంలో పీడు గు పడిన భీకరధ్వని ప్రకంపినలు సి ష్టించింది. అందరూ ఒక్కసారి అటు కేసి తిరిగి చూ శారు. వేలాది సంవత్సరాలు గా ఉన్నట్టే ఇప్పుడూ నల్లటి బండలు ఆకాశంకేసి నిక్క బొడు చు కుని కనిపించాయ్యి. ఆవరించిన వూ యు పటాపంచలయ్యింది!

అరీలియుస స్ప హతప్పి పడిపోయా డు. డోరిజెన, ఆర్వేర్ సేవకులను పిలిచి, అతడికి స్ప హవచ్చేలా పరిచర్యలు చేయ్యించారు. స్ప హ రాగానే అతడు ఆ దంపతు లకు నవు స్కరించి, ''క్షవి ంచండి. పాపినైన నన్ను క్షవి ంచండి!'' అంటూ అక్కడిను ంచి పారిపోయా డు. ఆ తర వాత అతని జాడ మరెప్పుడు బ్రిటానీలో కని పించలేదు. (ఎం.డి)



చందమామ కబుర్లు

పాఠ్యపుస్తకాలలో సచిన్

కేంద్ర పాలిత ప్రాంతమైన ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలలో 10, 11, 12 తరగతులలో చదివే విద్యార్థులు ఈ విద్యాసంవత్సరం నుంచి తమ పాఠ్యపుస్తకాలలో మన సుప్రసిద్ధ క్రికెట్ క్రీడాకారుడు సచిన్‌టెండూల్కర్ జీవిత విశేషాలను చదవనున్నారు. ఇంటర్వ్యూ రూపంలో ఉన్న ఈ పాఠంలో సుప్రసిద్ధ బ్యాట్స్‌మన్ తన జీవితంలోని ముఖ్య ఘట్టాలను గురించి వివరించాడు. సాధించి తీరాలనే అచంచలమైన ఆకాంక్ష, పట్టుదల, నిరంతర అభ్యాసం, దేన్నయినా సరే చురుగ్గా అర్థంచేసుకునే శక్తి ఇవే తన విజయానికి కారణాలని సచిన ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.



ఎత్తయిన చెత్తప్రదేశం!

ఎత్తయిన పర్వత శిఖరం ఎవరెస్ట్! నిజమే. అయితే పరిస్థితులను చూస్తుంటే మరో పది, పదిహేను సంవత్సరాలలో ఎవరెస్టు ఎత్తయిన చెత్త ప్రదేశంగా మారిపోయే ప్రమాదం ఉందంటున్నారు జామ్లింగ్ నార్గే. యాభైఒక్క సంవత్సరాల క్రితం ఎడ్మండ్ హిల్లరీతో కలిసి మొట్టమొదటి సారిగా ఎవరెస్టు పర్వత శిఖరాన్ని అధిరోహించిన టెన్సింగ్ నార్గే కుమారుడితడు. ఇతడే కాదు. ఎవరెస్టును అధిరోహించి వచ్చే పర్వతారోహకులు - ఎత్తయిన ఈ పర్వతశిఖరం క్రమంగా ఎత్తయిన చెత్త ప్రదేశంగా మారుతున్నదని హెచ్చరిస్తున్నారు. పర్వతారోహకులు తిని పడేసే ఆహార పదార్థాలు, కాగితాలు, ప్లాస్టిక్ కప్పులు, ఖాళీ సీసాలు, గుడారాలు మొదలైనవాటితో శిఖరాగ్రం నిండిపోతున్నదని జామ్లింగ్ అంటున్నారు. శిఖరాగ్ర ప్రదేశం ఒక్కసారిగా ఇరవై ముప్పై మంది నిలబడగల 200 చదరపుఅడుగుల విస్తీర్ణం మాత్రమే ఉన్నది. ఇక మీదట విమానాశ్రయాల్లోలాగా పర్వతారోహకులను కూడా పరీక్షించి వట్టి చేతులతోనే అనుమతించవలసిన అవసరం ఉంది!



పిల్లల రచనలు – చిత్రాలు

చందూ కథలవనం


ఒకానొకప్పుడు ఒక అడవిలో చందు అనే అందమైన కుందేలు ఉండేది. తన ఇంటి ముందున్న చెట్టుకింద కూర్చుని కథలు చదువుకోవడం అంటే చందూకు మహా ఇష్టం. అది చాలా తెలివైనది. మిగతా జంతువులతో అది ఎంతో గౌరవంతో మసలుకునేది. అందువల్ల అది చెప్పే కథలు వినడానికి పక్షులూ, జంతువులూ రాసాగాయి.

చందు కథలు చెప్పడం ప్రారంభించినప్పటినుంచి మృగరాజు సింహం కోరలకు రోజురోజుకూ జంతువుల సంఖ్య తగ్గిపోసాగింది. ఆఖరికి ఒక్క జంతువు కూడా రాని పరిస్థితి ఏర్పడింది. నక్కలకూ, తోడేళ్ళకూ కుందేలు అంటే అసూయ ఉండేది. ఆ కారణంగా అవి మాత్రం చందూ కథలు వినడానికి వెళ్ళేవి కావు.

ఒకనాటి ఉదయం సింహం అడవిలో తిరుగుతూ – కుందేలు ఒక పిట్టకు కథ చెప్పడం గమనించింది. కథపూర్తి కాగానే పిట్ట చెట్టుమీదికీ, కుందేలు ఇంట్లోకీ వెళ్ళిపోయాయి. సింహం పిట్టను కథలు వింటున్నావేమిటని అడిగింది అసూయకంగా.

"నేనే కాదు; చందూ చెప్పే కథలను ఈ అడవిలోని జంతువులూ, పిల్లలూ అన్నీ వింటున్నాయి. అందుకే అవి నీ కోరలు మాటూటానికి రావడం కూడా మానేశాయి,"






అన్నది పిట్ట ఎంతో ఆనందంగా.

సింహానికి కోపం వచ్చింది. కేవలం కథలు వింటూ, నా కోళ్ళు మాకు రావడం మానేస్తాయా ఈ అల్ప ప్రాణులు అన్న ఆగ్రహంతో వెళ్ళి నక్కలకూ, తోడేళ్ళకూ సంగతి చెప్పింది. జంతువులను మళ్ళీ తమ వద్దకు రప్పించాలంటే కుందేలును చంపడం ఒక్కటే మార్గమనే నిర్ణయానికి వచ్చాయి. అందుకు ఒక పథకం ఆలోచించాయి.

సింహం సాధువు వేషం ధరించింది. చిరకాలం హాయిగా జీవించమని కుందేలు చంద్రూను ఆశీర్వదించడానికి ఆశిస్తున్నట్టు నక్కలకూ, తోడేళ్ళకూ చెప్పుకున్నది. ఈ సంగతిని ఒక కోతి వెళ్ళి చందూ చెవిని వేసింది. చంద్రూ సంతోషంగా బయలుదేరుతూ ఉన్నప్పుడు ఒక పిట్ట ఎగిరి వచ్చి, దానిని చంపడానికి సింహం వేసిన పథకం గురించి చెప్పింది. చందూ ఇంట్లోకి వెళ్ళి తలుపు మూసుకున్నది. అప్పుడు ఒక తోడేలు వచ్చి కుందేలు తలుపు తట్టింది. అప్పుడు కుందేలు, "ఇప్పుడు బాగా పొద్దుపోయి చీకటి పడుతోంది. రేపు వచ్చి సాధువు ఆశీస్సులు పొందుతాను," అన్నది.



స్నిగ్ధా పటేల్
నవీ ముంబై

పిట్ట జంతువులన్నిటినీ హెచ్చరించడంతో మర్నాడు తెల్లవారే సరికి, జంతువులూ, పక్షులూ ఆ అడవి వదిలి పక్క అడవిలోకి వెళ్ళిపోయాయి.

అక్కడ జంతువులకు చంద్రూ చక్కని కథలు చెబుతూ, వాటికి అదే రాజయింది. ఆ అడవికి చందూ కథలవనం అనే పేరు ఏర్పడింది.

కొన్ని సంవత్సరాలు గడిచాయి. చంద్రూకు భార్య ద్వారా చాకూ, చలూ అనే ఇద్దరు మగ పిల్లలు







సయన్ చందా
కొల్‌కత

పిల్లలు . వాటికి కూడా అన్నీ చందూ బుద్ధులే వచ్చాయి . చెప్పాలంటే అవి చందూ కన్నా చాలా తెలివైనవి కూడా. చంద్రూ తన పిల్లలకు, తనను చంపడానికి ప్రయత్నించిన సింహం గురించి చెప్పింది.

ఒకనాడు ఒక సింహపుపిల్ల వాటితో ఆడుకోవడానికి వచ్చింది. సాయంకాలం వరకు ఆడుకున్నాయి. ఇంటికి వెళ్ళి, "నాన్నా, మాతో ఆడుకోవడానికి ఒక సింహపుపిల్ల వచ్చింది. బహుశా అది నిన్ను చంపడానికి ప్రయత్నించిన సింహపుపిల్లే అయి ఉంటుంది. ఇప్పుడు దానికి మనం ఉన్న చోటు తెలిసిపోయి ఉంది గనక, అది మన మీదికి వస్తుందేమో!" అన్నవి భయం భయంగా.

అయినా చంద్రూ, "భయపడకండి. ఆ సింహం ఇప్పుడు బాగా ముసలిదై పోయివుంటుంది. నా మీద పగ కూడా చల్లారి పోయి ఉంటుంది. విచారించకండి," అని ఓదార్చింది. మర్నాడు తెల్లవారగానే ముసలి సింహం, కుందేలు పొదక దాడికి బయలుదేరింది. తన నేస్తాలయిన కుందేలు పిల్లలు తన తండ్రికి శత్రువైన సింహం పిల్లకు అప్పుడే తెలియవచ్చింది. వాటిని చంపవద్దని తండ్రిని ప్రాధేయపడింది. సింహం తన చర్యకు సిగ్గుపడుతూ ఒంటరిగా తన గుహకు తిరిగి వెళ్ళింది. తండ్రిపై కోపంతో అది దాని వెంట తిరిగి వెళ్ళలేదు.

చంద్రూ ఇంటికి వచ్చాక, సింహంపిల్ల జరిగిన సంగతి చెప్పి ఇక్కడే ఉండిపోవాలన్న తన నిర్ణయాన్ని తెలియజేసింది.

కొన్ని రోజులు గడిచాయి . తన బిడ్డ తనను వదిలి శత్రువుల పంచ చేరడంతో, ముసలి సింహం అసలు వేటాడలేక పోయింది. ప్రశాంతంగా ఆలోచించింది. తన పొరబాటుకు పశ్చాత్తాప పడింది.

ఒకనాటి సూర్యోదయ వేళ చంద్రూ కథల వనానికి వెళ్ళి చందూను చూసి, "ఇకపై నేను కూడా నీకు నేస్తంగా వుంటూ, నువ్వు చెప్పే కథలు వినాలని వుంది. అనుమతిస్తావా?" అని అడిగింది.

చంద్రూ అంగీకరించింది. ఆ తరవాత జంతువులన్నీ కలిసి మెలిసి వుంటూ సుఖసంతోషాలతో జీవించాయి .

అధికారి (ఫోన్లో) : దయచేసి, ఒక మీల్సు ప్లేటు మా ఆఫీసుకు పంపించండి.
హోటల్ మేనేజర్ : క్షమించండి సార్, ఆఫీసుకు భోజనం పంపలేం.
అధికారి : ఎందువల్ల?
మేనేజర్ : మేము 'హోండెలివరీ' మాత్రమే చేపడతాం.


ఆర్. రాఘవేంద్రన్ (12) చెన్నయ్





న్యాయమూర్తి : 10 రోజుల జైలు లేదా 5,000 రూపాయలు .
నిందితుడు : ఆహా, గొప్ప చాయిస్! డబ్బే పుచ్చుకుంటాను .

సిసిల్ డి. క్రూజ్ (10) ముంబై



మంచి మార్పు



నందితా మీనన్
ఢిల్లీ

"సహీల్, రాత్రి భోజనానికి ఏం చేయమంటావమ్మా?" అని అడిగింది పదకొండేళ్ళ కొడుకును శ్రీమతి మెహ్రా.

"ఏమైనా చెయ్," అన్నాడు సహిల్ ఆమె కేసి తల కూడా తిప్పకుండా. టీవీని కళ్ళప్పగించి చూస్తూ, మధ్యాహ్న భోజనం చేస్తున్నాడు వాడు.

శ్రీమతి మెహ్రా దిగులు పడింది. వాళ్ళబ్బాయి చురుకైన విద్యార్థి. మంచి మార్కులు తెచ్చుకుంటాడు. ఆటల్లోనూ ముందుంటాడు. వాడికున్న లోపమల్లా ఒక్కటే. ఇంటికి వచ్చాడంటే టీవీ చూడకుండా భోజనం ముట్టుకోడు. ఆఖరికి బిస్కెట్ తినాలన్నా టీవీ ఆన్ చేయాల్సిందే. తల్లిదండ్రులు దీన్ని మొదట అంతగా పట్టించుకోలేదు. కాని ఆ తరవాత నయానా, భయానా ఇది మంచి అలవాటు కాదని చెప్పి చూశారు. తిట్టారు. అయినా సహీల్ తన అలవాటును మార్చుకోలేకపోయాడు.

బడికి వెళితే, సహీల్ శాండ్విచ్ రెండు ముక్కలు తింటాడు. అదీ ఆటలాడుతూ మధ్య తింటాడు. అంతే.

ఒకరోజు తండ్రి ఆఫీసు నుంచి ఆలస్యంగా ఇంటికి వచ్చినప్పుడు, సహీల్ ఎప్పటిలాగే టీవీ చూస్తూ భోజనం చేయడం చూశాడు. సహీల్ టీవీ చూడ్డంలో లీనమైపోయి తండ్రి రావడం కూడా గమనించలేదు. మెహ్రాకు కోపం వచ్చింది. దీనికేదైనా పరిష్కారం చూడాలనుకున్నాడు. వెంటనే ఆయనకో ఆలోచన తట్టింది. మెకానిక్‌ను పిలిపించి టీవీ కనెక్షన్ తొలగించాడు.

మర్నాడు సహీల్ బడినుంచి రాగానే భోజనానికి టీవీ ముందు కూర్చుంటూ టీవీని ఆన్ చేశాడు. టీవీ పని చేయడంలేదు. దిగ్భ్రాంతి చెందాడు. రిమోట్‌ను అటూ ఇటూ తిప్పి చూశాడు. తట్టాడు. స్విచ్‌ని చెక్ చేశాడు. ప్లగ్ సరిగ్గా ఉందా లేదా అని పరిశీలించాడు. అయినా టీవీ పనిచేయలేదు. "నాకు ఆకలిగా లేదు," అంటూ భోజనం చేయకుండానే అక్కడి నుంచి వెళ్ళిపోయాడు.



సాయంకాలం వెలుపలికి వెళ్ళి మిత్రులతో కాసేపు ఆడుకున్నాడు. బాగా ఆకలి వేయడంతో





దేవీ ప్రసన్న బెహరా
మయూర్‌భంజ్

ఇంటికి తిరిగి వచ్చాడు. అయినా, టీవీ చూడకుండా ఎలా తినడమా అని బాధ పడసాగాడు. తండ్రి ఇంటికి రాగానే టీవీ పనిచేయడం లేదని ఫిర్యాదు చేశాడు. "ఇవాళ ఒంట్లో బావో లేదు. రేపు చూద్దాం," అన్నాడు తండ్రి దాన్ని గురించి అంతగా పట్టించుకోకుండా.

"అదెలా? టీవీ చూడకుండా నేను భోజనం చేయలేనని నీకు తెలియదా? టీవీ లేక పోవడంతో మధ్యాహ్నం కూడా తినలేదు. ఇప్పుడేమో చెప్పలేనంత ఆకలి. ఎలా భోంచేయను?" అన్నాడు సిహిల.

"నీకు ఆకలిగా ఉంటే వెళ్ళి తిను. ఇవాళ టీవీని బాగు చేయించను, అంతే!" అన్నాడు మెహ్రా తీవ్రమైన కంఠస్వరంతో.


తల్లయినా తనకు మద్దతుగా మాటసాయం చేస్తుందేమోనని సిహిల ఆమె కేసి ఆశగా చూశాడు. ఆమె ఏమీ ఎరగనట్టు గదినుంచి వెలుపలికి వెళ్ళిపోయింది.


సిహిల కాస్సేపు అటూ ఇటూ తిరిగాడు. పళ్ళెం ముందు కూర్చున్నాడు. చాలా ఇబ్బంది అనిపించింది. "ప్లీజ్ డాడీ, టీవీ రిపేర్ చేయించు," అని బతిమాలాడు. "టీవీ లేకపోతే ఏం? ఆకలేస్తున్నది కదా. తిను నాన్నా," అన్నాడు తండ్రి ఇప్పుడు కాస్త మృదువుగా.

సిహిల పళ్ళెం కేసి చూశాడు. తల్లి తయారు చేసిన భిండి, దాల్, చపాతీలు ఉన్నాయి. భిండి ఎలా ఉంటుందో కూడా సిహిలకు తెలియదు. ఇన్ని రోజులు టీవీ చూడ్డంలో మునిగిపోయి, ఏ వంటకం రుచి ఎలా ఉంటుందో కూడా పట్టించుకోలేదు వాడు. అయితే ఇవాళ వాడు భిండి తింటూన్నప్పుడు చాలా రుచిగా ఉందనిపించింది. మెల్లగా కడుపునిండా తిన్నాడు.

క్రమేణా వాడికి టీవీ చూడకుండానే హాయిగా తినవచ్చనే విషయం అనుభవం ద్వారా అర్థమయింది. అంతే కాదు. వాడు రోజూ డైనింగ్ టేబుల్ ముందు కూర్చుని భోజనం చేస్తూ - తన బడి గురించీ, స్నేహితుల గురించీ, ఉపాధ్యాయుల గురించీ, ఆ రోజు చదివిన పాఠాల గురించీ తల్లిదండ్రులతో ఆసక్తిగా మాట్లాడడం ప్రారంభించాడు. తల్లిదండ్రులు ఆశించింది కూడా అదే కావడంతో వాళ్ళెంతగానో సంతోషించారు.

సిహిల జీవితంలో వచ్చిన ముఖ్యమైన మంచి మార్పుగా దీనిని సిహిల, అతని తల్లిదండ్రులు భావించారు.





కోశాధికారి పదవి



కె. స్నేహ
హైదరాబాద్


సువర్ణపురి కోశాధికారి ధననందుడు హఠాత్తుగా మరణించడంతో ఆ పదవికి పలువురు పోటీ పడసాగారు. ఆ పదవిలో ఎవరిని నియమించడం అన్నది రాజు విక్రమసింహుడికి పెద్ద సమస్యగా తయారయింది. రాజు మహామంత్రిని పిలిపించి సమస్యను వివరించాడు. మంత్రి దీర్ఘంగా ఆలోచించి, రాజుకు ఒక చక్కని సలహా ఇచ్చాడు.

మరునాడే కోశాధికారి పదవికి అర్హతలు నిర్ణయిస్తూ-అర్హత, సామర్థ్యము గల చురుకైన యువకులు ఫలానా రోజు మహామంత్రి భూపతి సమక్షానికి రావలసిందిగా దేశమంతటా చాటింపు వేశారు.

తన దగ్గరకు వచ్చిన అభ్యర్థులను మంత్రి నిశితంగా పరీక్షించిన తరవాత సునందుడు, విశాఖుడు అనే ఇద్దరు యువకులను ఎంపిక చేశాడు. ఇద్దరూ అన్ని పోటీల్లోనూ సమ ఉజ్జీలుగా నిలిచారు. ఇక ఆ ఇద్దరిలో ఒకరిని మాత్రమే ఎంపిక చేయాలి. అదే అసలు సమస్య.

మంత్రి, రాజుకు సంగతి తెలియజేశాడు. రాజు ఇద్దరు యువకులనూ పిలిచి, చెరొక పట్టు సంచీ అందిస్తూ, "ఇందులో వంద బంగారు నాణాలు ఉన్నాయి. వీటిని తీసుకుని వెళ్ళండి. రాత్రికి విడిదిలో బస చేసి, రేపొచ్చేప్పుడు ఈ వంద నాణాలను భద్రంగా తెచ్చి నాకు అప్పగించాలి," అన్నాడు.

యువకులిద్దరూ ఆ సంచీలను తీసుకుని విడిదికి వెళ్ళిపోయారు. అర్ధరాత్రి సమయంలో విడిదిలో దొంగలు పడ్డారు. ఇద్దరు యువకులూ దొంగలను ధైర్యంగా ఎదుర్కొని పోరాడారు. కొందరు దొంగలు పారిపోయారు. ఒక దొంగ






పునీత్ జె. హీరెమఠ్
బెంగుళూరు

వారికి పట్టుబడ్డారు. వాణ్ణి యువకులు బంధించి, తెల్లవారాక రాజభటులకు అప్పగించారు.

ఆ తరవాత ఇద్దరు యువకులూ బయలుదేరి వెళ్ళి రాజును దర్శించి తమ దగ్గరున్న నాణాల సంచులను అప్పగించారు.

దొంగను పట్టి బంధించినందుకు, రాజు వారిద్దరినీ అభినందించాడు.

ఆ తరవాత మంత్రి ఆ యువకులు తెచ్చిన సంచులలోని నాణాలను లెక్కించమని భటులను ఆజ్ఞాపించాడు. వాటిని లెక్కించిన భటులు సునందుడి సంచీలో వంద నాణాలు, విశాఖుడి సంచీలో తొంభైనాణాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు.

మహామంత్రి మందహాసం చేస్తూ, "మహారాజా, విశాఖుణ్ణి కోశాధికారిగా నియమించండి," అన్నాడు.

"ఇది అన్యాయం!" అన్నాడు సునందుడు.


అందుకు మంత్రి, "కాదు, నూటికి నూరుపాళ్ళు న్యాయం. కోశాధికారికి తెలివి తేటలు, ధైర్య సాహసాలతో పాటు నిజాయితీ ప్రధానం. దాని కోసమే ఈ పరీక్ష పెట్టాము. నిజానికి మీ ఇద్దరికీ ఇచ్చిన రెండు సంచుల్లోనూ తొంభైనాణాలే ఉంచాము. దొంగలుగా వచ్చిన వాళ్ళు కూడా మా మనుషులే. వారిని ఎదుర్కోవడంలో మీరు చూపిన సాహసం ద్వారా మీరిద్దరూ ధైర్యవంతులని తెలిసింది. ఇక తేలవలసింది మీ నిజాయితీ. రాజుగారు వంద నాణాలను భద్రంగా తీసుకురమ్మన్నాడన్న భయం కొద్దీ సునందుడు సంచీ విప్పి చూసి అందులో పది నాణాలు తక్కువ ఉండే సరికి, గాభరాపడి, నీ దగ్గరున్న నాణాలు కలిపి, వాస్తవాన్ని మెరుగుపరిచే ప్రయత్నం చేశావు. అయితే, విశాఖుడు అలా చేయలేదు. నిజాన్ని నిర్భయంగా నిజాయితీగా ఎదుర్కోవడానికి సిద్ధమయ్యాడు. రాజుగారు ఇచ్చిన సంచీని అలాగే తెచ్చి ఇచ్చాడు.



అందుకే అతడు కోశాధికారి పదవికి అర్హుడయ్యాడు," అన్నాడు.

సునందుడు మారు మాట్లాడకుండా రాజుకూ, మంత్రికీ నమస్కరించి అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

విశాఖుడు కోశాధికారి పదవి చేపట్టి, అచిర కాలంలోనే సమర్థుడిగా పేరు తెచ్చుకుని అందరి ప్రశంసలకు పాత్రుడయ్యాడు.



కలా?
నిజమా?



కావ్యశ్రీ భట్
ఔరంగాబాద్

ప్రియ పదమూడేళ్ళ అమ్మాయి. చాలా తెలివిగల విద్యార్థిని. పాఠ్యపుస్తకాలతో పాటు నవలలు చదవడం అంటే ఆమెకు మహా ఇష్టం. బంధుమిత్రుల నుంచీ, పాఠశాల గ్రంథాలయం నుంచీ నవలలు తెచ్చుకుని చదివేది.

ప్రియకు సంవత్సర పరీక్షలు ముగిశాయి. సెలవులు ఆరంభం కానున్నాయి. మంచి నవల పట్టుకెళ్ళి చదవాలని ఉవ్విళ్ళూరుతూ పాఠశాల గ్రంథాలయానికి వెళ్ళింది. అక్కడ చాలా నవలలు ఉన్నాయి. దేనిని తీసుకుందామా అని చాలాసేపు ఆలోచించింది. ఉన్నట్టుండి ఆమె చూపులు బీరువా మూలలో ఉన్న ఒక నవల మీద పడింది. అట్ట మీది రంగుల బొమ్మ చాలా ఆకర్షణీయంగా కనిపించింది. దానిని తీసుకుని ఇంటికి బయలుదేరింది.



ఇంటికి చేరగానే, నవలను చదవకుండా అట్టేసేపు ఉండలేకపోయింది. కుర్చీలో కూర్చుని మెల్లగా బిస్కెట్లు తింటూ నవలను చదవడం మొదలు పెట్టింది. కథ నిజంగానే భయంకరంగా మారింది. హఠాత్తుగా ఆమె కళ్ళెదుట బ్లాక్ హోల్ బొమ్మ కనిపించింది. అది ఆమెను తనకేసి ఆకర్షించ సాగింది. రెప్పపాటులో ఆమె వేరొక ప్రపంచంలో సంచరించ సాగింది. చుట్టూ గాఢాంధకారం. ఆమెకు ఊపిరాడటం లేదు. చుట్టూ పిక్కల వింత మనుషులు కనిపించారు. కొందరికి కాళ్ళు లేవు మరి కొందరికి చేతులు లేవు ఇంకా కొందరికి కాళ్ళు చేతులు వంకర్లు తిరిగి ఉన్నాయి. ఎటు చూసినా వికలాంగులు గానే ఉన్నారు. ప్రియ భయపడిపోయింది.

ఆమెను చూసిన ఒక వింతమనిషి ఆమెను సమీపించాడు. అతడు ఆక్సిజన సిలిండర్‌ను వీపున మోసుకుంటూ వచ్చాడు. ప్రియ ఆ వృద్ధుడి నుంచి తప్పించుకుని పారిపోవాలని పరిగెత్తడానికి ప్రయత్నించి కిందపడింది.





బి.శైలేష్
సికిందరాబాద్

మోకాలికి గాయమవుతుంది. "అమ్మాయీ, అక్కడే ఆగు. నేను నీకు సాయం చేయడానికే వస్తున్నాను," అంటూ ఆమెను సమీపించిన వృద్ధుడు తన వద్ద అదనంగా ఉన్న సిలిండర్‌ను ఆమెకు అందించాడు.

ప్రియ మొదట భయపడ్డా, అతడు నిజంగానే తనకు సాయపడడానికి వచ్చాడని గ్రహించి కుదుటపడింది. ఆ తరవాత వృద్ధుడు ఆమెతో, "ప్రియా, ఇది నీ భవిష్యత్ ప్రపంచం. నువ్వు 23వ శతాబ్దంలోకి అడుగు పెట్టావు" అన్నాడు.

"నిజంగానా! ఎందుకీ ప్రపంచం ఇంత వింతగా కనిపిస్తోంది?"

"అంతా స్వయంకృతాపరాధం తల్లీ. మానవులమైన మేము ప్రకృతి నియమాలను అతిక్రమించాము. మా స్వార్థం కోసం పచ్చని చెట్లను నరికి, వాటి స్థానంలో కాంక్రీటు భవనాలు నిర్మించాం. ప్రకృతి వనరులను పాడు చేశాం. ఇంధనాలన్నీ అడుగంటి పోయాయి. అభివృద్ధి పేరిట ఫ్యాక్టరీలు నెలకొల్పి పర్యావరణ కాలుష్యాన్ని సృష్టించాం. అది ఓజోన్ పొర రంధ్రం పెద్దది కావడానికి దోహదం చేసింది. ఈ ఓజోన్ పొర మానవులను భూమి మీది ఇతర ప్రాణులను పరిరక్షించేది. అందులో తూట్లు పడడంతో సూర్యుడి నీలలోహిత కిరణాలు మమ్మల్ని వేధిస్తున్నాయి. అంగవైకల్యాలతో జన్మించి బతుకులు సాగిస్తున్నాం."

"ఈ సమస్యకు పరిష్కారమే లేదా?" అని అడిగింది ప్రియ.


"లేదు. పరిస్థితులు చేజారి పోయాయి. మానవ అంతం సమీపిస్తోంది. నువ్వు మాత్రమే సాయపడగలవు" అన్నాడు వృద్ధుడు.

"అలాగా ...." అని ప్రియ తన మాట పూర్తి చేసేలోగా, 'ప్రియా' అంటూ తనను ఎవరో గట్టిగా పిలవడం వినిపించింది. ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది ప్రియ. చదువుతూ అలాగే నిద్రపోయిందన్న మాట. ఆమె తల్లి వచ్చి



లేపి వెళ్ళింది. మోకాలి మీద రాసుకు పోయిన గాయం చూసి ఆమె ఆశ్చర్య పడింది.

తను కన్నది కలా? నిజమా? ఏది ఏమైనా అది భవిష్యత్తును గురించిన ఒక హెచ్చరిక అన్నది మాత్రం అక్షరాలా నిజం. ప్రపంచ పరిరక్షణకు తన వంతు కృషి చేయడానికి ఆమె సమాయత్తమవుతుంది.



కలనుంచి గుణపాఠం



పి. కార్తికేయ
విజయవాడ

'ఒరే, ఆపరా! దాన్నెందుకలా కొడతావు? ఆ కుక్క నీకేం హానిచేసింది? అనవసరంగా దాన్నెందుకలా కొడుతున్నావు?'' అని అడ్డుకున్నాడు గోపాల అన్నయ్య రాజును. కుక్కలను కొట్టడం అన్నా, వాటిపైరాళ్ళు విసిరడం అన్నా రాజుకు మహాసరదా. కుక్కల్నే కాదు; తూనీగలనూ, సీతాకోక చిలుకలనూ పట్టి వాటి రెక్కలను విరిచేవాడు. దారం కట్టి వదిలేవాడు.

బడిలో కూడా వాడు ఎగిరే తూనీగలనూ, సీతాకోక చిలుకలనూ పట్టి జేబు రుమాలులో దాచి అదివి ఊపిరాడకుండా చేసువాడు.

రాజు తమ్ముడు గోపాల ఇంటికి రాగానే, అమ్మతో అన్న చేసు దుందుడుకు చేష్టల గురించి చెప్పేవాడు. అమ్మ కోపంతో, ''ఏరా, వాటినెందుకలాహింసిస్తామూపాపిం! వాటినలా హింసించావంటే తప్పక శిక్షను భవిస్తావు జాగ్రత్త,'' అని మందలించేది. అలా తల్లి ఒకనాడు మందలించినప్పుడు రాజు గట్టిగా నవ్వి, ''అవి నా వేలెడంతలేని అల్ప ప్రాణులు! నన్నెలా శిక్షిస్తాయమ్మా?'' అన్నాడు హేళనగా. ''నవ్వొద్దు. అవి శిక్షించక పోయినా, దేవుడు నిన్ను శిక్షిస్తాడు,'' అన్నది తల్లి కోపంగా. రాజు, ''అప్పుడు చూసుకుందాంలే,'' అంటూ వెళ్ళి పడుకున్నాడు. అదే ఆలోచనతో మెల్లగా నిద్రలోకి జారుకున్నాడు.



మరునాడు తెల్లవారి కళ్ళు తెరిచినప్పుడు వింతగా తోచడంతో తన్ను ఒకసారి పరిశీలనగా చూసుకున్నాడు. తన రెండు చేతులూ లేమా భోరున విలపిస్తూ, ''అమ్మా అమ్మా,'' అంటూ అతి కష్టం మీద లేచి కూర్చున్నాడు.

అంతలో అక్కడికి వచ్చిన గోపాల,





హరిణి వెంకటరామన్
చెన్నయ్

"అరెరె, నిజంగానే నీకు చేతులు లేవే? ఎక్కడికి వెళ్ళాయి?" అంటూ ఆశ్చర్యపోయాడు.

"నిన్ను ఎన్నోసార్లు హెచ్చరించాను. హింసి మానుకోరా, హింసి మానుకోరా అని. విన్నావు కాదు. ఇప్పుడు చూడు ఏమైందో. ఆ దేవుడే నిన్ను శిక్షించాడనుకుంటాను," అన్నది తల్లి బాధగా.


రాజు, గోపాల్ సాయంతో బడికి వెళ్ళాడు. తోటి విద్యార్థులందరూ వాణ్ణి చూసి నవ్వారు. పరిహసించారు. ఆటపట్టించారు. రాజు అవమానంతో కుంగిపోయాడు. ఏపనీ చేసుకోలేక పోయాడు. మరీ బాధ అనిపించింది. ఇంటికి తిరిగివస్తూంటే, వీధిలోని కుక్కలూ, కుక్క పిల్లలూ వాణ్ణి తరుముకున్నాయి. వాటి నుంచి తప్పించుకుని అతి కష్టం మీద ఇల్లు చేరుకున్నాడు. వాడు కూర్చుంటే చుట్టూ ఈగలు ముసిరాయి. వాటిని తరమలేక నానా యాతన పడ్డాడు.


రాజు తను నిన్నటిదాకా హింసించిన ప్రాణుల గురించి ఒకసారి తలుచుకున్నాడు. తను హింసిస్తూంటే ఆ అల్పజీవులు ఎంతటి బాధ అనుభవించి ఉంటాయి? అని పశ్చాత్తాప పడ్డాడు. మున్ముందు ఏ ప్రాణికీ, ఎలాంటి హానీ చేయకూడదని నిర్ణయించాడు. మనసులోనే దేవుడి మీద ప్రమాణం చేశాడు. ఆ మాటను తల్లికి కూడా చెప్పి, వెళ్ళి పడుకున్నాడు. మరునాడు నిద్రలేవగానే తన శరీరం కేసి చూసుకున్నాడు. రెండు చేతులూ యథాస్థానంలో ఉన్నాయి. "ఆహా, నాకు చేతులు వచ్చేశాయి! చేతులు వచ్చేశాయి!!" అని అరవసాగాడు.


"రాజు, లే," అంటూ తమ్ముడు వచ్చి వాణ్ణి కుదపసాగాడు.

వాడు కళ్ళు తెరిచాడు. వాడి కుటుంబ సభ్యులందరూ చుట్టూ చేరి వింతగా చూస్తున్నారు. "ఆహా, ఇదంతా కల! నిజం కాదన్నమాట!" అంటూ గాఢంగా నిట్టూర్చాడు. తన కల గురించి వాళ్ళకు చెప్పి, "అమ్మా, నా కల నుంచి నేను గుణపాఠం నేర్చుకున్నాను. ఇకపై బుద్ధిగా నడుచుకుంటాను," అన్నాడు.

తల్లిదండ్రులూ, తమ్ముడు గోపాల ఎంతగానో సంతోషించారు.







గుణరాజ్ దృష్టి



తేజల్ డి. విదగావ్
సతారా

ఒక నగరంలో ధనరాజ్‌సేఠ్ అనే ధనిక వర్తకుడు ఉండేవాడు. ఆయనకు గుణరాజ్ అనే కుమారుడు ఉండేవాడు. పేరుకు తగ్గట్టే అతడు మంచి గుణవంతుడు, తెలివితేటలు గలవాడు. నగర జీవనమే కాకుండా, తన కుమారుడికి గ్రామ సీమలను, అక్కడి ప్రజల జీవన విధానాలను ప్రత్యక్షంగా చూపాలని భావించాడు ధనరాజ్. తండ్రీ కొడుకులు సుదూర గ్రామానికి వెళ్ళి, అక్కడి ఒక పేదరైతు కుటుంబంతో కలిసి ఐదు రోజులుండి నగరానికి తిరిగివచ్చారు.

మరునాడు సేఠ్‌జీ కుమారుణ్ణి పిలిచి, "నాయనా గుణరాజ్, గ్రామ జీవితం ఎలా ఉంది?" అని అడిగాడు ఆప్యాయంగా.

"అద్భుతం, నాన్నా," అన్నాడు గుణరాజ్ నవ్వుతూ.

"అంటే నీకిప్పుడు పేదప్రజల జీవన విధానం ఎలా ఉంటుందో బాగా తెలుసునన్నమాట," అన్నాడు తండ్రి సంతోషంగా.


"పూర్ణంగా తెలుసు," అన్నాడు గుణరాజ్.







దేవీ ప్రసన్న బెహెరా
మయూర్‌భంజ్



"ఏమేం తెలుసుకున్నావో చెప్పుచూద్దాం," అని అడిగాడు [illegible].

"మన ఇంటికి కాపలాగా ఒకే కుక్క ఉంది. వాళ్ళింట్లో నాలుగు కుక్కలున్నాయి. మన ఇంటి వెనకవున్న తోటలో ఒకే కొలను ఉంది. ఆ గ్రామంలోని ప్రజలకేమో పెద్ద చెరువుతోపాటు, ఏరు కూడా ఉంది. మన ఇంటి ముందు అలంకార దీపాలు ఉన్నాయి. పల్లెటూరి ప్రజలకేమో ఆకాశం నిండా నక్షత్రాలే. మన ఇంటికి సరిహద్దుగా ప్రహరీగోడ ఉంది. వాళ్ళకు సరిహద్దుల్లేమీ. మనం నిర్ణీత ప్రదేశంలోనే ఉంటున్నాం. వాళ్ళ పొలాలు కనుచూపు మేరకు విస్తరించి ఉన్నాయి. మన పనులు చేయడానికి పనిమనుషులున్నారు. వాళ్ళ పనులు వాళ్ళే చేసుకుంటారు. ఇతరులకు కూడా పనులు చేసి పెడుతూంటారు. మనం ఆహారానికి ఆహార ధాన్యాలు కొంటాం. వాళ్ళు ఆహార ధాన్యాలు పండిస్తారు. మన ఇంటి గోడలు మనల్ని రక్షిస్తున్నాయి. గ్రామంలోని బంధుమిత్రులే వాళ్ళను ఆదుకుంటారు; కష్టాలలో కాపాడతారు," అన్నాడు గుణరాజ ఏకబిగిగా.

కొడుకు మాటలకు విస్మయం చెందిన ధనరాజ నోట మాటరాలేదు.


"నాన్నా, మీరు నన్ను అక్కడికి తీసుకువెళ్ళి, వారితో కలిసి మెలిసి ఉండేలా చేసి నాకెంతో ఉపకారం చేశారు. వాళ్ళతో పోల్చి చూస్తే మనం ఎంతటి పేదవాళ్ళమో నాకిప్పుడు బాగా అర్థమవుతుంది," అన్నాడు గుణరాజ మళ్ళీ.

మనం ప్రపంచాన్ని ఎలా చూస్తామన్నది చాలా ముఖ్యం. మనలోని కోరికలు, మనం పడే శ్రమ మనకు కావలసిన ప్రాపంచిక సుఖాలను సమకూర్చవచ్చు! కావలసిన దాన్ని కొనుక్కోవచ్చు. అయితే, కావలసినప్పుడు మనశ్శాంతిని అలా కొనుక్కోలేము కదా!

ఉపాధ్యాయుని : నెపోలియన్ ఎప్పుడు జన్మించాడు?
విద్యార్థి : ఆయన జన్మదినం నాడు.


ఆర్. నితీష్‌రాజ్ (12)
బెంగుళూరు





ప్రశాంత : మన వివేక్‌ను క్లాసుకు మానిటర్‌ను చేశారు, తెలుసా?
రాజా : అలాగా! మరి క్లాసు నీసిజెల్ లీడర్ ఎవరు?

జి. ఎస్. అనుష్ (10) ఓమన్



కొండ మీది రహస్యం!



రోసలీనాదాస్,
మయూర్‌భంజ్


ఆర్షిక్, అర్ణబ, స్కాట, సేహ్నజ నలుగురూ దిగ్భ్రాంతి చెందారు. అరగంట సేపటిదాకా ఒక్కరూ నోరు తెరిచి ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారు. వారి కంట పడ్డ దృశ్యం ఆందోళన కలిగించింది.

పర్వతారోహణ కోసం ఆ నలుగురూ బెర్హామ్మరా వచ్చారు. కొండశిఖరాన్ని చేరగానే వాళ్ళకొక ఫ్యాక్టరీ కంట బడింది. ఆయుధాలు ధరించిన భటులు కాపలా కాస్తున్నారు. కొంతదూరం ముందుకు వెళితే గన్ పౌడర్, తుప్పుపట్టిన తుపాకీ, కొన్ని తూటాలూ కంట బడ్డాయి. మరికొంత ముందుకు వెళదామనుకుంటూ ఉన్నప్పుడు భీకర కంఠస్వరం వాళ్ళను హెచ్చరించింది. ఆ కేకలు వినగానే వాళ్ళు ప్రాణభయంతో పరిగెత్తుకు వచ్చేశారు. కొండపాదతలంలో తమ క్యాంపు వద్ద కూర్చుని తీవ్రంగా ఆలోచించసాగారు. ఆఖరికి అర్ణబ, "వాళ్ళు తీవ్రవాదులై ఉంటారని అనుకుంటాను. వెంటనే మనం పోలీసులకు తెలియ





పునీత్ జె. హీరెమఠ్
బెంగుళూరు




జేయాలి. ఇటీవల తీవ్రవాదుల కార్యకలాపాలు పెచ్చుపెరిగాయి. బహుశా నిర్మానుష్యంగా ఉన్న బెర్మూరా కొండను వాళ్ళు తమ రహస్య స్థావరంగా ఏర్పరచుకుని ఉంటారు,'' అన్నాడు.

అయితే, ఆ నలుగురిలోకీ చాలా తెలివైనవాడైన ఆర్షిక్, ''వద్దు. మనం మరికొంత సమాచారాన్ని సేకరిద్దాం. వాళ్ళు నిజంగానే తీవ్రవాదులే అన్న సంగతి రూఢి చేసుకున్నాక పోలీసులకు తెలియజేద్దాం. అందుకు ఒక పథకం వేశాను. ఈ రాత్రికి స్కాట్, సేహ్నజ, నేను కొండ మీదికి వెళతాం. ఆర్ణబ కొండ దిగువ ఉండాలి. మనకేదైనా కొండమీద ప్రమాదం ఎదురైతే రాయికట్టిన ఎర్ర చేతి రుమాలును కిందికి విసురుదాం. ఆర్ణబ్ వెళ్ళి పోలీసులను వెంటబెట్టుకు రావాలి. ఏమంటారు?'' అన్నాడు.

ఒంటరిగా కింద ఉండడానికి ఆర్ణబ్ మొదట వెనుకాడాడు. అయితే, సేహ్నజ నచ్చజెప్పడంతో ఒప్పుకున్నాడు.

మొదట ఆర్షిక్ కొండమీదికి వెళ్ళాడు. స్కాట్, సేహ్నజ అతన్ని అనుసరించి వెళ్ళారు. ముగ్గురూ అడుగులో అడుగు వేసుకుంటూ ఏమాత్రం చప్పుడు చేయకుండా ఫ్యాక్టరీలోపలికి



వెళ్ళారు. లోపల విశాలమైన ప్రదేశం కనిపించింది. "బహుశా ఇది హెలిప్యాడ్ అయి ఉండాలి," అన్నాడు ఆర్థిక్ నెమ్మదిగా. వారు మరికొంత ముందుకు వెళదామనుకుంటున్నప్పుడు కాపలాభటుడు చూసి వాళ్ళ వెంటబడ్డాడు. ముగ్గురు మిత్రులూ గుబురుగా ఉన్న ఒక పొద చాటున దాక్కున్నారు. కొంతసేపటికి కూడబలుక్కుని, చాకచక్యంగా అక్కడినుంచి తప్పించుకున్నారు.

కొండదిగి తిన్నగా దాపులనున్న పోలీసు స్టేషనుకు వెళ్ళి, "ఇన్‌స్పెక్టర్, మేము తీవ్రవాదుల ముఠాను చూశాము," అన్నారు.

అపరాత్రివేళ ఈ కుర్రాళ్ళెందుకు వచ్చారా అని ఆశ్చర్యపోతూన్న ఇనస్పెక్టర్, "ఎక్కడ? తీవ్రవాదుల్ని ఎక్కడ చూశారు?" అని అడిగాడు ఆతృతతో.

"బెర్మూరా కొండపైన వాళ్ళొక ఆయుధాల ఫ్యాక్టరీ కూడా నడుపుతున్నారు," అంటూ ఆశ్చర్యంతో ఆర్థిక్ చెప్పిన వివరాలు విని ఇన్‌స్పెక్టర్ ఫక్కున నవ్వాడు.

"ఈ ఇనస్పెక్టర్ కూడా తీవ్రవాదులతో కుమ్మక్కైనట్టుంది. రండి ఇక్కణ్ణించి వెళ్ళిపోదాం," అన్నాడు ఆర్థబ్ మెల్లగా తమ మిత్రులతో భయంభయంగా.

"వాళ్ళు తీవ్రవాదులు కారు. మన ప్రభుత్వమే అక్కడొక గన్ ఫ్యాక్టరీ నెలకొల్పింది. దానిని సాధారణ ప్రజలకు తెలియకుండా రహస్యంగా ఉంచింది. అంతే," అన్నాడు ఇనస్పెక్టర్.

ఇప్పుడు ఆమాట వినగానే నలుగురు కుర్రవాళ్ళూ పకపకా నవ్వారు.

"అయినా, మీధైర్య సాహసాలు మెచ్చుకోతగినవి," అంటూ ఇనస్పెక్టర్ వాళ్ళతో కరచాలనం చేశాడు.

"ఈ సంఘటన మన జీవితంలో మరిచిపోరానిదిగా మిగిలిపోతుంది," అంటూ నవ్వాడు స్కాట్ మిత్రులతో క్యాంపుకు తిరిగి వస్తూ. మిగిలిన మిత్రులూ అతనితో కలిసి బిగ్గరగా నవ్వారు.

జాన : మా ఉపాధ్యాయుడితో సహా మా బడిలో ఎవరూ చేయలేని ఒక పనిని నేను చేయగలను, తెలుసా?

జెర్రి : ఏమిటది?

జాన : నా చేతిరాతను చదవడం!



జి. ఆర్. వెంకటేష్ (12)
జగ్గయ్యపేట



ప్రయాణీకుడు (రైల్వేస్టేషనుకు వెళుతూ): నేను నీ పొలం గుండా అడ్డదారిలో వెళితే, మూడు గంటల రైలును పట్టుకోగలనా?

రైతు : భేషుగ్గా. మరీ మా కుక్క మిమ్మల్ని చూసిందంటే, మీరు అంతకు ముందు రైలును కూడా పట్టుకోగలరు.



రత్నశేఖరుడి సూచనలు

రత్నశేఖరుడనే పండితుడు, ప్రశాంతనగరాన్నేలే రాజుకు గురువూ అయిన గురుకులంలో చాలామంది విద్యార్థులుండేవారు. వారి వారి విద్యలు పూర్తికాగానే రత్నశేఖరుడు, విద్యార్థులకు తగిన వృత్తులు సూచించి వీడ్కోలు చెప్పేవాడు. వారిలో అసమాన ప్రతిభ కలవారని తను భావించిన వారిని మాత్రం, ఎంపిక చేసి రాజాస్థాన ఉద్యోగాలకు పంపేవాడు. అలాంటి వారికి రాజు ఆదరపూర్వకంగా ఆస్థానంలో తగిన ఉద్యోగాలిస్తుండేవాడు.

ఆ విధంగా ఒక సంవత్సరం విద్యలు ముగించిన ఐదుగురు శిష్యులను గురువు ఎంపికచేసి రాజు వద్దకు పంపాడు. వారిని పంపేటప్పుడు రత్నశేఖరుడు, మొదటివాడికి పొదుకలు, రెండవవాడికి బెత్తం, మూడవవాడికి జల్లెడ, నాల్గవవాడికి చీపురు కట్ట ఇచ్చి ఐదవవాడికి తల నున్నగా గుండు చేయించి పంపాడు.

ఈ ఐదుగురూ రాజప్రాసాదం చేరేసరికి, రాజు పొరుగు రాజు ఆహ్వానం మీద ఆ రాజ్యానికి వెళ్ళాడు.


యువరాజు, ప్రధానమంత్రి పర్యవేక్షణలో తాత్కాలికంగా పరిపాలనా బాధ్యతలను నిర్వహిస్తున్నాడు.

రత్నశేఖరుడి వద్దనుంచి వచ్చిన శిష్యులు రాజసభలో ప్రవేశించి యువరాజుకు నమస్కరించి, తమ గురువుగారిచ్చి పంపిన వస్తువులను చూపించారు.

రత్నశేఖరుడి గురుకులంలో విద్యనభ్యసించి వచ్చినవారు మెరికలవంటి వారై ఉంటారని, యువరాజుకు తెలుసు. కాని, వారు వెంట తెచ్చిన వస్తువులను బట్టి, వారికి ఎలాంటి ఉద్యోగాలివ్వాలో అతడికి అర్థంకాలేదు. ఆ కారణంగా అతడు ఆ పనిని ప్రధానమంత్రికి అప్పగించాడు.

మంత్రి వారిని లౌకిక, వ్యవహారజ్ఞానాలకు సంబంధించిన కొన్ని ప్రశ్నలడిగి, వారిచ్చిన

'శశాంక'



జవాబు లకు త ప్తిగా తలాడించి; పొదు కలు తెచ్చినవాడికి కోశాగారంలోనూ, బెత్తం పిట్ట కొచ్చినవాడికి ఉద్యోగు లకు శి˘ణనిచ్చే అధి కారిగానూ, జల్లెడ తెచ్చినవాడికి ర˘ణశాఖా ధికారిగానూ, చీమిత్తు తెచ్చినవానికి సైనికాధి కారిగానూ -చివరకు, తలగు ండు చేర్చు ం చు కు వచ్చినవాడికి ఉపివు ంత్రిగానూ ఉద్యో గాలిచ్చాడు.

రాజగు రు మాతృశేఖరు డి శిష్యు ్యలు తెచ్చిన వస్తు మాల ఆధారంతో, వు ంత్రి వారికి తగిన పిదవులంటూ ఎలా ఎన్నిక చేయు గలిగాడో, యు వరాజుకు ఎంత ఆలోచించినా ఏవూ త్రం అర్థంకాలేదు. వింతగా తోచింది. అతదు విస యు ంగా వు ంత్రిని, "వు ంత్రివర్యా! శిష్యు ్యలు వెంట తెచ్చిన వస్తు మాలను బట్టి, వారికి ఆయూ పిదమాలు ఎలానిర్ణయు ంచారో, నాకేవీు అర్థం కాలేదు. దయు చేసీ వివరించగలరా?" అని అడిగాడు.

అందు కు వు ంత్రి చిరు నవ్వూ నవ్వి, "యువరాజా, విను! మొదటి శిష్యుడు తెచ్చినవి పొదు కలు కదా. పొదు కలను వు నం ఎంత తొక్కినా సిహించడం తప్పి, ఏవూ త్రం ఎదిరించమూఅంటే, పొదు కలు వినయూ నికీ, విశ్వాసానికి చిహ్నం. వినయు విశ్వాసాలు గల అలాంటి వ్యక్తి కోశాగారంలో పినిచేయు డం అన్ని విధాలా ఉత్తవు ం అని, గు రు మాగారి ఉద్దేశ్యం. అందు కే అతడికి పొదు కలిచ్చి పింపాడు," అన్నాడు.

అర్థవు య్యు ందన్నట్టు తలాడించాడు యు వ రాజు.

"ఇక రెండవ శిష్యుడు బెత్తం తెచ్చాడు. బెత్తం క్రమ శిక్షణకు గుర్తు! కనుక, అతను ఉద్యోగులకు, సరైన శిక్షణ ఇవ్వగలడని గురుగారి అభిప్రాయం. అందుకే అతనికి శిక్షణాధికారి ఉద్యోగం ఇచ్చాను. అలాగే, మూడవ శిష్యుడు తెచ్చినది జల్లెడ. అంటే, జల్లెడ మంచిని వదిలిపెట్టి, చెడును బంధిస్తుందన్నమాట. అతడు మంచి వ్యక్తులను తగు విధంగా గౌరవించి, దుష్టులను బంధించే లక్షణాలున్న వాడని గురుగారు సూచించారు. అందుకే, అతడికి రక్షణ శాఖాధికారి పదవి ఇవ్వడం జరిగింది. నాల్గవ శిష్యుడు తెచ్చినది చీపురు. అతడికి సైనికాధికారి పదవి ఇవ్వడం జరిగింది. చీపురు చేసే పనేమిటి? గాలివల్లనో, మరొక కారణంగానో గృహంలో చేరిన చెత్తాచెదారాన్ని శుభ్రంగా చిమ్మి వెలుపలకు తోసేస్తుంది. అలాగే, శత్రు సైనికులెవరైనా మనరాజ్యంలో ప్రవేశిస్తే, వాళ్ళను చీపురుతో చెత్తను చిమ్మినంత సులువుగా తరిమి కొట్టగలడని గురుగారి భావం," అన్నాడు మంత్రి.

"మంత్రివర్యా! నేను తమరిని పొగడగలిగినంత స్థాయి గలవాణ్ణికాను ; అన్నిటా అర్భకుణ్ణి!" అంటూ యువరాజు, మంత్రిని మెచ్చుకుని, "రత్నశేఖర పండితులు, తన శిష్యుల్లో ఒకరిని తలను నున్నగా చేయించి పంపారు. ఆ చర్య నాకు చాలా చిత్రమనిపించింది. పైగా అతణ్ణి తమరు ఉపమంత్రిగా ఎన్నిక చేశారు! ఇది నాకు మరింత విచిత్రంగా ఉన్నది," అన్నాడు.

"అవును, యువరాజా! నాకూ మొదట విచిత్రంగానే తోచింది. కాని, కాస్త తర్కించి చూడగా, గురుగారి ఆలోచనా సరళి అవగతమైంది. ఆ ఐదవ శిష్యుడు, తన జుట్టు కిందవున్నదాన్ని అంటే మెదడును, బహు చాకచక్యంగా ఉపయోగించగలడని, గురుగారు సూచనప్రాయంగా తెలియ బరిచారు. ఆ విధంగా అతడిని ఉపమంత్రిగా ఎన్నిక చేశాను," అన్నాడు మంత్రి.

ఆ జవాబుతో అన్ని సంశయాలు తీరిన యువరాజు, ప్రధానమంత్రి వివేకానికి ఎంతగానో సంతసించాడు.





వరహాల మూట

బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పరిపాలించే కాలంలో, బోధిసత్వుడు ఒక భూస్వామికి కుమారుడుగా జన్మించాడు. అతడు పెరిగి, పెద్దవాడవుతున్న కాలంలో ఆ కుటుంబం మరింత సంపన్నమైంది. అతడికి ఒక తమ్ముడు కూడా వున్నాడు.

కొంత కాలానికి భూస్వామి కాలధర్మం చెందాడు.


కుటుంబానికి సంబంధించిన ఒక గ్రామంలో తమకు రావలసిన వసూళ్ళ కోసం అన్నదమ్ములిద్దరూ ఒకనాడు బయలుదేరి వెళ్ళారు. అక్కడ రైతుల నుంచి తమకు రావలసిన ధాన్యం వగైరా వసూళ్ళ ద్వారా వెయ్యి వరహాల నగదు లభ్యమైంది.

ఆ డబ్బు తీసుకుని అన్నదమ్ములిద్దరూ కాశీనగరానికి బయలుదేరారు. దారిలో వారొక నది దాటవలసి వున్నది. అవతలి తీరానికి తీసుకువెళ్ళే పడవవాడు రావడానికి ఇంకా వ్యవధి వుండడం చేత, వాళ్ళు ఒక చెట్టు కింద కూర్చుని వెంట తెచ్చుకున్న ఫలహారం మూట విప్పి తిని, ఇన్ని మంచినీళ్ళు తాగారు.

బోధిసత్వుడు అలవాటు చొప్పున తన భాగంలో కొంత ఫలహారం మిగల్చి, దానిని నదిలోకి విసిరాడు.

బోధిసత్వుడు విసిరిన ఫలహారాన్ని నదిలో వుండే ఒక జలభూతం అందుకున్నది. ఆ ఫలహారాన్ని తినగానే దానికొక దివ్యమైన శక్తి కలిగింది. దాని ద్వారా, ఆ జలభూతం తనకు ఫలహారం వేసిన వారెవరైందీ స్పష్టంగా గ్రహించింది.

బోధిసత్వుడు ఆకలి తీరడంతో నది ఒడ్డున ఇసుక మీద పైబట్ట పరుచుకుని పడుకున్నాడు. అతడి తమ్ముడిది దొంగబుద్ధి. అన్నకు భాగం లేకుండా వెయ్యి వరహాల సొమ్ము తనదిగా చేసుకోవాలని అతడికి బుద్ధిపుట్టింది. ఆ వెంటనే అతడు వరహాలున్న మూట వంటిదే, అక్కడ దొరికిన రాళ్ళతో మరొక మూట తయారు చేశాడు. ఆ రెండు మూటలూ



అన్నకు కనబడకుండా తన దుస్తుల్లో భద్రంగా దాచాడు.

తరవాత కొంతసేపటికి పడవవాడు రాగానే బోధిసత్వుడు నిద్రలేచాడు. అన్నదమ్ములిద్దరూ పడవ ఎక్కారు. పడవ నది మధ్యకు వచ్చింది. తమ్ముడు అతి తీవ్రంగా ఆలోచించసాగాడు. తను చేసిన యుక్తిప్రకారం అతడు రాళ్ళ మూటను నదిలో జారవిడువదలిచాడు. చెడు దొంగబుద్ధి గనక, చేతులు వణుకుతూండగా అతడు మూటల్లో ఒకదాన్ని నదిలోకి జారవిడిచి, "అయ్యో, అన్నయ్యా! వరహాలమూట కాస్తా నదిలో పడిపోయింది," అంటూ బిగ్గరగా అరిచాడు.

ఈ మాటకు అన్న, "పోనీలే తమ్ముడూ, అది మన సొమ్ముకాదు, అందువల్లనే నదిలో పడిపోయింది. దానికోసం విచారించడం తెలివిమాలినపని అవుతుంది," అని ఊరుకున్నాడు.

బోధిసత్వుడు విసిరిన ఫలహారం తిన్న జలభూతం, ఆ నదిలో పడింది వరహాల మూట అని తెలుసుకోవడమే గాక, తమ్ముడి దుర్మార్గం కూడా గ్రహించింది. అది వెంటనే ఒక పెద్ద చేపను ప్రోత్సహించి, ఆ వరహాల మూటను మింగేలా చేసింది.

ఆ తరవాత, ఆ చేప తన కన్నుగప్పి, ఎక్కడికీ పోకుండా జలభూతం దివారాత్రాలు కాపలాకాయసాగింది.

బోధిసత్వుడూ, అతడి తమ్ముడూ కాశీ నగరానికి తిరిగి వచ్చారు. ఇంటికి చేరుతూనే తమ్ముడు తనవద్ద ఉన్న రెండవ మూటను విప్పి చూశాడు. అందులో రాళ్ళు కనిపించాయి. తను చేసిన పొరబాటు తెలుసుకుని అతడు విచారంతో కుంగిపోతూ, మంచం పట్టాడు.

ఒక రోజున జాలరివాళ్ళు నదిలో వలలు వేశారు. జలభూతం తన శక్తివల్ల, లోగడ వరహాలమూటను మింగిన చేప వాళ్ళవలల్లో పడేలా చేసింది.

జాలరివాళ్ళు ఆ చేపను నగరానికి తీసుకుపోయి, 'దీని ఖరీదెంత?' అని అడిగిన వాళ్ళతో, "వెయ్యి వరహాలూ, అదనంగా ఒక్క వరహా!" అనసాగారు.

జాలరివాళ్ళకు మతులు పోయినవని అందరూ నవ్వుకోసాగారు. వాళ్ళు ఆ వీధీ, ఈ వీధీ తిరిగి ఎవరూ కొనక పోవడంతో ఆ చేపను బోధిసత్వుడి ఇంటికి తీసుకుపోయి, దాన్ని అమ్మజూపారు.

"ఈ చేప ఖరీదెంత?" అని అడిగాడు బోధిసత్వుడు.

''మీకైతే ఒక వరహా మాత్రమే!'' అన్నారు జాలరివాళ్ళు.

''ఇతరులకైతే ఎంత వెల చెబుతున్నారు? మీ మాటల ధోరణి చూస్తుంటే, నాకు ఆశ్చర్యం కలుగుతున్నది,'' అన్నాడు బోధిసత్వుడు.

''మరెవరికైనా అయితే వెయ్యి వరహాలు, మేము నీకు ఒక వరహాకే ఇస్తాము,'' అన్నారు జాలరివాళ్ళు.

బోధిసత్వుడు వాళ్ళ జవాబుకు ఆశ్చర్యపోతూ, వాళ్ళడిగిన వరహా ఇచ్చి ఆ పెద్ద చేపను కొన్నాడు.

తరవాత అతడూ, భార్యా ఆ చేపను కోయగా, దాని పొట్టలో నుంచి వెయ్యి వరహాలున్న మూట బయటపడింది. బోధిసత్వుడు దాన్ని గుర్తించాడు.

''ఈ వరహాల మూట మనదే!'' అని బోధిసత్వుడు భార్యకు జరిగినదంతా చెప్పి, ''ఈ జాలరివాళ్ళు దివ్యజ్ఞానం కలవాళ్ళలా కనబడుతున్నారు. చేప పొట్టలోని వరహాల మూట నాదేనని వాళ్ళు గ్రహించారు. అందుకే ఇతరులకైతే చేప ఖరీదు వెయ్యిన్నొక్క వరహా, నాకైతే వరహా అని చెప్పారు. వాళ్ళు చేపను పట్టేందుకు పడిన శ్రమకు కూలీ అన్నమాట,'' అన్నాడు బోధిసత్వుడు.

తరవాత బోధిసత్వుడు, జాలరి వాళ్ళకు అంతటి దివ్యజ్ఞానం ఎలా కలిగిందా అని ఆలోచిస్తూండగా, ఒక దివ్యవాణి ఇలా పలికింది: ''మహానుభావా, నేను నదిలో నివసించే జలభూతాన్ని. ఒకనాడు నువ్వు నదిలోకి విసిరిన ఫలహారాన్ని తిని, దివ్యశక్తిని పొందగలిగాను. నీటిలో పడిన వరహాల మూటను చేప చేత మింగించి చేసినది నేనే. జాలరి వాళ్ళను ప్రోత్సహించి నీ వద్దకు పంపినది కూడా నేనే. ఈ విధంగా నీ ఋణం తీర్చుకోగలిగాను. ధనాశాపరుడూ, దుర్మార్గుడూ అయిన నీ తమ్ముడికి మాత్రం, ఆ ధనంలో భాగం ఇవ్వకు.''

జలభూతం చేసిన ఉపకారానికీ, దాని ఔచితనానికీ బోధిసత్వుడు చాలా సంతోషించాడు. ఐతే, అతడు తన తమ్ముడి విషయంలో మాత్రం దాని సలహా పాటించలేదు. సోదరన్యాయాన్ని అనుసరించి, బోధిసత్వుడు తన తమ్ముడికి ఐదు వందల వరహాలు ఇచ్చి, తన సోదర ప్రేమను వ్యక్తపరిచాడు.





విష్ణు కథ

లక్ష్మీదేవి వేదవతిగా అవతరించి తపస్సు చేస్తున్నప్పుడు రావణుడు కొప్పుపట్టుకున్న కారణంగా యోగాగ్నితో ఆమె దహించుకుపోయి లంకలో పుట్టింది.

లంకాపట్టణాన్ని అనుసరించుకొని అందమైన గొప్ప సరోవరం ఉన్నది. ఎప్పటిలాగే ప్రాతఃకాలాన్నే రావణుడు ఆ సరోవరంలో స్నాన సంధ్యలు వార్చి శివార్చనకు తామర పుష్పాల్ని ఏరుతూ ఉండగా, ఒక పెద్ద తామర పుష్పం సరోవర మధ్యంలో ధవళకాంతుల్ని ప్రసరిస్తూ కనిపించింది. దాని దగ్గరికి చేరుతూండగా ఆ పువ్వులో బంగారంలాగ మెరిసిపోతున్న అందమైన స్త్రీశిశువు మక్యారు వుంటూ కనిపించింది.

ఆ పసిపిల్లను చూసి రావణుడు ముచ్చటపడుతూ ఉండగా అశరీరవాణి, ''ఓ రావణా! ఆ బిడ్డ నీకూ, నీ లంకకూ చేటుగా పుట్టిన బిడ్డ!'' అని వినిపించింది.

రావణుడు రాక్షసవీరభటులకు ఆ పసిపాపను చంపేరండని ఉత్తర్వు మచేశాడు.

ఆ పసిపాప ఏం చేసినా చావలేదు. కత్తులు అదృశ్యమైనాయి. అగ్ని ఆరిపోయింది. రాతి బండలు పూలకుప్పలైనాయి. క్రూరపు గాలులు పారిపోయాయి.

రాక్షసులు విసిగి ఆ పిల్లను పంచలోహాలతో చేసిన పెట్టెలో పెట్టి గట్టిగా బంధించి సముద్ర మధ్యంలో పడవేశారు.

ఆ పెట్టె సముద్రాన్ని దాటి భూమిని చీల్చుకొని భూగర్భంలోకి అలా వెళ్ళింది.

మిథిలా రాజ్యాన్నేలే జనకమహారాజు గొప్పజ్ఞాని, రాజర్షి. యజ్ఞం కోసం చదును చేయడానికి భూమిని దున్నిస్తున్నాడు. నాగలి



చాలు కు ఖణేల్మని పెట్టె తగిలింది. పెట్టెను తీసి అందు లో వు ధ్దలు వూ టగట్టే బంగారు పాపిను జనకుడు తనకు భూ దేవి ప్రిసా దించిన కుమార్తెగా ఎత్తుకొన్నాడు.

నాగేటిచాలు కు సెత అసెుబరు. నాగలి చాలు కు దొరికినందు వల్ల ఆ పిల్ల 'సెత' అనీ, జనకుని కువూర్తె కను క 'జానకి' అ నీ భూ వు లో దొరికినందు వల్ల 'భూ జాత' అనీ పీలు వబడు తూ అల్లారు వు ధ్దగా పేరిగింది.

సెత తోటి పీల్ల స్నేహీతు రాండ్రతో ఆడు తూ, బంతిని వెతుకుతూ పూలతో పూజింపబడి ఉన్న పేద్ద ధను స్సును బెండు ఎత్తినట్లు గా ఎడవు చేత్తో ఎత్తి దాని చాటు న ఉన్న బంతిని తీసు కుంది. తర్వాత ఆ ధను స్సు ఆటకు బాగు ందని అవలీలగా తీసు కువచ్చి బొవు రింటి గోడలాగ పేట్టి, సింతోషింగా ఆట సాగించింది.

జనకుడు కళ్ళారా అదంతా చూసి నిర్వణ్ణుడైపోయాడు.

ఆ ధను స్సును జనకుడి పై ర్వీకులు శివుడి దగ్గర్నుంచి పుచ్చుకొని పై జన్మిా వచ్చారు. త్రిపురాసు ర సింహారంలో శివుడు ఆ వింటి తోనే యు ధ్దంచేశాడు. ఆ శివధను స్సును ఎత్తాలంటే బలాడు ్యలైన వారు వూ డు వందలవు ంది ఉంటేనే గాని సాధ్యపడదు.

అలాంటి వింటిని ఎత్తిన సెత సావూ న్య రాలు కాదనీ, ఆ శివధను స్సును ఎత్తి ఎక్కు పేట్టగలవాడు వూ త్రవే సెతకు తగ్గ వరు డనీ జనకుడు అను కున్నాడు.

సెతకు స్వయం వరం జరిపీనప్పుడు వు ంధు ఆ విషయూ న్నే చాటిచెప్పి, అటు వంటి వాడికే ఇచ్చి కళ్యాణం జరపాలని నిశ్చయు ం చేసు కున్నాడు.

సెత వు థిలానగరంలో అలాగే పేరిగి పెద్దదైంది.

విశ్వావు త్రు డు యూ గర క్షణకు, రావు లక్ష్మణు లను పింపివు ని దశరథు ణ్ణి అడి గాడు. అందు కు దశరథు డు, ''రా స్ను ల ను ండి యూ గర క్షణకు పిసీవాళ్ళను ఎలాగ పింపివు ంటావుూ వుహర్షీ! వాళ్ళు, అస్త్రవిద్యలు ఇంకానేర్చుకోవలసీన వాళ్ళు!'' అన్నాడు.

''అందు కేగదా నేను వచ్చినది! రాచబిడ్డ లకు ఏ విద్య కావాలో నాకు తెలు సు. ఆ విద్య నేను నేర్పుతాను!'' అంటూ విశ్వా వు త్రు డు వశీష్ఠు డిని సిగర్వంగా చూ శాడు.

వశీష్ఠు డు చిరు నవ్వుతో విశ్వావు త్రు ణ్ణి మెచ్చుకొని, రావు లక్ష్మణు ల్ని, అతనితో పింపి మని దశరథుడితో చెప్పాడు.



రామ లక్ష్మణులు పుత్రులకు వల్లే జుత్తు ముళ్ళు వేసుకొని విశ్వామిత్రుడి వెంట ధనుర్బాణాలు ధరించి బయలుదేరారు.

దారిపొడవునా విశ్వామిత్రుడు వారికి ధనుర్విద్యా విశేషాలు బోధిస్తూ సిద్ధాశ్రమానికి తీసుకెళ్ళాడు.

రామలక్ష్మణులు విశ్వామిత్రుడి నిశిత శిక్షణలో ధనుర్విద్యాపారంగతులయ్యారు. విశ్వామిత్రుడు ఋషులతో కలిసి యాగం మొదలు పెట్టడానికి ఏర్పాట్లు చేస్తుండగా భయంకరంగా అరుచుకుంటూ తాటక పిడుగులాగ ఆశ్రమం మీద పడింది.

విశ్వామిత్రుడు తాటకను చంపమని రాముడికి ఆనతిచ్చాడు. రాముడు తాటకపై శరపరంపర కురిపించాడు. ఒంటి నిండా దట్టంగా బాణాలు గుచ్చుకొని తాటక పెద్ద పర్వతంలాగ భూమి మీద పడి విల విలా తన్నుకొని ప్రాణాలు విడిచింది.

విశ్వామిత్రుడు రాముణ్ణీ, అతని బాణ ప్రయోగ కౌశలానికి మెచ్చుకొన్నాడు.


యాగం ప్రారంభమయింది. విశ్వామిత్రుడు రాముడికి అస్త్రాల్ని ఉపదేశించాడు. రామలక్ష్మణులు ధనుర్ధరులై తిరుగుతూ యాగరక్షణ చేస్తున్నారు. మారీచుడు, సుబాహుడు ఒక్కుమ్మడిగా విరుచుకు పడ్డారు. రాముడు రెండే బాణాలు విడిచాడు. సుబాహుడు చచ్చాడు. మారీచుడు బాణం దెబ్బతిని కొనప్రాణాలతో సముద్రంలో పడి కొట్టుకుపోతూ ఎలాగో లంక చేరాడు.

యాగం నిర్విఘ్నంగా సాగింది. విశ్వామిత్రుడు యాగసమాప్తిలో రాముడి చేత హవిస్సులు వేయించి హోమం చేయించాడు. యజ్ఞకుండం జ్వాలలపై తేలుతూ అర్ధ చంద్రాకారం మెరుగుల ఒక బాణం దివ్య కాంతులీనుతూ వచ్చింది.

విశ్వామిత్రుడు, ''రామా! అది నీ బాణం. 'రామబాణం' అనిపించుకుంటుంది. శత్రుమా కంఠం నరికి తిరిగి నీ చేతికి వస్తుంది!'' అని చెప్పి బాణాన్ని రాముడికి అందించాడు. రాముడు బాణాన్ని కళ్ళకు అద్దుకొని పొదిలో పెట్టుకొని విశ్వామిత్రుడి పాదాలకు ప్రణమిల్లాడు.

యాగం చాలా కాలంగా సాగింది. ఆ కాలంలోనే విశ్వామిత్రుడు రాముడికి మహాస్త్రాలన్నీ ఉపదేశించాడు.

''రామా! నేనూ, నువ్వూ సూర్యవంశం వాళ్ళం. నాకు తెలిసిన అస్త్రవిద్యనంతా నీకు ఉపదేశించినందుకు నాకెంతో తృప్తిగా



ఉంది. నీలాంటి వాడికి గు రు మాగనిపించు కుంటున్నందుకెంతో ఆనందంగా ఉంది!'' అన్నాడు విశ్వామి త్రు డు .

''గురుదేవా! నీ కృపకు పాత్రుడనైన నేను ధన్యుణ్ణి!'' అన్నాడు రావు డు .

విశ్వామి త్రు డి సిద్ధాశ్రవు ంలోనే రావు డు , లక్ష్మణు డు అస్త్రవిద్యలను నేర్చుకుంటూ యక్షవనవంతు లయ్యా ్యరు .

ఒకనాడు అస్త్రాలప్రయోగ విశేషాంశాలు చెప్తూ విశ్వామిత్రుడు, రాముణ్ణి తనివితీరా చూ స్తూ, ''రావూ ! నీ విశాల నయు నార విందాలు శాంతిచంద్రికలు వెదజల్లుతూ, నా ఆశ్రవూ న్ని శాంతినిలయు ంగా చేయు గా నీమా శాంతరావు డివి; సు ందర రావు డివి!'' అన్నాడు .

తన వెంట రమ్మన్నట్లుగా విశ్వామిత్రుడు బయు లు దేరాడు . రావు లక్ష్మణు లు అను సరి స్తున్నారు . విశ్వావి త్రు డు వు థిలానగరం దారి పిట్టాడు .

దారిలో గౌతమాశ్రమం మీదుగా వెళ్తూం డగా, రావు డి పాదం తగిలి ఒక బండరాయి అహిల్యగా వూ రి రావు డి పాదాలకు ప్రణ వు ల్లింది. రావు డు ఆశ్చ ర్యంతో వెనక్కు జరిగాడు . అదే సవు యూ నికి చిరకాలంగా చేస్తూ న్న తపస్సు చాలించి గౌతవు వు హర్షి వచ్చాడు .

రావు ణ్ణి భక్తిగా చూ స్తూ, ''రావు చంద్రా! నా భార్య శాపం తీరింది. నీమహాపావనరావు డివి!'' అన్నాడు .

గడు వు తీరి అహల్య శాపవిమోచనం జరిగింది, తనలో ఏవు ందని? అన్నట్లు గా రావు డు అయోమయంగా చూ శాడు .

గౌతవు డు తదేకంగా రావు ణ్ణి చూ సీ, ''ఔను , రావూ ! నీమహిమ్మ గొప్పన నిప్పుమూ వూ యూ వూ ను షివిగ్రహ డివి!'' అన్నాడు .

విశ్వావి త్రు డు ఔను ! అన్నట్టుగా తలపిం కించాడు .

''విష్ణు మూఅవతారాల్లో రావూ వతారం తర్వాత క ష్ణావతారంలో, క ష్ణు డు తాను అవతారవూ ర్తిగా తెలిసు లీలలు చేసీ, వూ యూ వూ ను షి విగ్రహి డు అనిపించు కున్నాడు . రావు డు పరిపూ ర్ణ వూ నవుడిగా కర్తవ్యపాలన చేశాడు . వు నిషిలాగే సాధిం చాడు . అదే రావూ వతార విశేషం!'' అని మి త్రు డు వివరించి రావు కథను సాగించాడు .

గౌతవు డు అందర్నీ ఆశ్రవు ంలోకి తీసు కెళ్ళి, అతిథిసత్కారాలు చేశాడు . విశ్వా వి త్రు డు గౌతవూ శ్రవు ం ను ండి రావు

లక్ష్మణులతో బయలుదేరారు. దూరంగా కోలాహలం వినిపించింది.

జనక మహారాజు సీతాస్వయంవర మహోత్సవానికి మహర్షులందరికీ భక్తిపూర్వకమైన తన ఆహ్వానం అందించి రమ్మని, తన పురోహితుడైన శతానందుణ్ణి పంపించాడు. శతానందుడు అహల్యా గౌతముల కుమారుడు. శతానందుడి పల్లకి వెనక మిథిలారాజ్య లాంఛనాలతో పరివారం వస్తున్నారు. శతానందుడు విశ్వామిత్రుణ్ణి దర్శించడానికి సిద్ధాశ్రమానికి వెళ్తున్నాడు.

దారిలోనే ఎదురైన విశ్వామిత్రుణ్ణి చూసి, శతానందుడు దిగి ప్రణామం చేసి జనకుడి ఆహ్వానం విన్నవించాడు.

విశ్వామిత్రుడి వలన అహల్యా శాపవిమోచన వృత్తాంతం విని శతానందుడు మహానందంతో రాముణ్ణి శతవిధాల కీర్తించి, జననీ జనకుల దగ్గిరికి వెళ్ళాడు. రామలక్ష్మణ విశ్వామిత్రులు మిథిలకు చేరారు.


సీత, ఉద్యానవనంలో విహరిస్తున్నది. ఆమెతో చెల్లెలైన ఊర్మిళ ఉన్నది.

ఆ ఉద్యానవనంలోనుంచి విశ్వామిత్రుడు రామలక్ష్మణులు వెళ్తున్నారు.

సీత, రాముడు ఒకర్నొకరు చూసుకున్నారు. 'తనవాడు వచ్చాడు!' అనే ఆనందంతో అడుగులు తడబడుతూ ఉండగా, సీత అంతఃపుర మందిరంలోకి పరుగు తీసింది. ఊర్మిళ మనస్సు లక్ష్మణుడిపై లగ్నమైంది.

రాజాధిరాజులు, బలసంపన్నులు ఎవ్వరూ శివధనుస్సును ఎత్తలేక పోయారు.

జనకుడు నిరాశపడుతూ ఉంటే, తండ్రి చెంత ఉన్న సీత, దూరాన ఉన్న రాముడిని ఓరచూపులతో చూస్తూ, ఉత్సాహంగా తండ్రి వంక రాముణ్ణి చూడమన్నట్లుగా చూసింది.



విశ్వామి త్రు డు రాము ణ్ణి ముందు కు పింపాడు . ఆచార్యదేవుడి ఆదేశం శిరసావ హించి తాను నివు త్తమూ త్రు ణ్ణి అన్నట్లు గా వెళ్ళి, శివధను స్సుకు నమ స్కరించి, రాము డు గున్నటేనుగు చెరుకుగడనులాగినట్లు శివ ధను స్సును అవలీలగా ఎత్తి పెట్టి, నారిని బలంగాలాగి ఎక్కుపెట్టే సరికి, గొప్ప ధ్వనితో భూ నభోంతరాళాలు దద్దరిల్లగా, శివధను స్సు విరిగిపోయి ంది.

వు హాధ్వని త రంగాలు దిగంతాలు వ్యాపించి, ద ిణ వ్ర హాసివు ద్రంలో వుహేంద్ర పిర్వతం పీ ద తపిస్సులో ఉన్న పిరశు రాము డి చెవినిసోకాయి.

పరుశురాముడు విష్ణువు మారురూపమైన గోలోకవాసియైన కృష్ణుడు చెప్పిన మాటలు గు ర్తు కు తెచ్చుకున్నాడు . క ష్ణు డు ఇచ్చిన కోదండాన్ని, విష్ణు అంశను రాము డికి అప్ప గించడానికి బయ ల్దేరాడు .

సెత రాముడి మెడలో వూ లవేసీ సీగ్గు దొంతరలతో చరచరా తండ్రి చెంత చేరింది. సెతారాము ల వివాహానికి దశర థు డు సకు టుం బ సపరివారంగా వి థిలకు చేరాడు .

పేళ్ళివెటలపైసెతారాము లు తలంబ్రాలు పోసు కుంటు న్నప్పుడు , సెత కవు లం వంటి దోసిట్లో ము త్యాలు పద్మరాగాల్లా ప్రకాశిం చాయి . రాము డి తలపైజాజివు ల్లెల్లాగ తెల్లగా విరిశాయి . రాము డి శ్యావు లశరీరంపై జారు తూ , వింతకాంతు లతో ఇంద్రనీలాల్లాగ కనిపించాయి .

సీతకు చెల్లెళ్ళయిన ఊర్మిళను లక్ష్మణు డికీ, వూ ండవిని భరతు డికీ, శతరూ పిను శత్రు ఘ్నుడికీ ఇచ్చి వివాహం సెతారాము కళ్యాణవు హోత్సవంలోనే జరిపించారు .

దశరథుడు కొడుకులు కోడళ్ళతో అయో ధ్యకు తిరు గు ప్రయా ణవు య్యా డు . హా టా హి టిగా వస్తు న్న పిరశు రాము ణ్ణి చూ స్తూనే రథం దిగి ప్రణవి ల్లి రాము డికి బదు లు గా తన తల నరకవు ని ప్రాథేయ పడ్డాడు .

పిరశు రాము డు , ''ఓ,రామా ! ఆ హిరవిల్లు విరిచావుటు, ఈ వింటిని ఎక్కుపేట్టు!'' అని తన చేతను న్న కోదండాన్ని అందించాడు . దాన్ని అందు కుంటు న్నప్పుడే పిరశు రాము డి లోని విష్ణు అంశ రాము డికి చేరింది. కోదం డాన్ని రాము డు ఎక్కుపేట్టాడు .



సిద్ధార్థుడి గణితం

హేలాపురిలో గౌతము డు సామాన్య కుటుంబీకుడు . అతడికి ఇద్దరు పిల్లలు . కొడు కు సిద్ధార్థుడు ఆరేళ్ళవాడు. కూతురు పావనికి మూడేళ్ళు. సిద్ధార్థుడికి చాలా తెలివైనవాడని, చదు వుతో ఎంతో చు రు గ్గా మాటాడనొచ్చు .

ఒకనాడు స్రి గంధపురి నుండి, సీద్ధార్థు డి వే నవూ వు వూ ణిక్యం బావనూ , అక్కనూ , పీల్లలనూ చూసి పోదాపు నివచ్చాడు . ఆయు న తవు ఊరి నుంచి జీడిపు రాల్చు ఉండల్ని తెచ్చాడు . వాటిలో పిది ఉండల్ని సించీలోంచి తీసీ సీద్ధార్థు డి కిచ్చి, తన వే నల్లు డి తెలివి తేటల్ని పిరీ ంచాలన్న ఉద్దేశంతో, ''ఒరేయ్ , సీద్ధార్థా! ఈ పిది జీడి పు రాల్చు ల్లో సిగం వీ చెల్లెలికిచ్చావనుకో! నీ దగ్గర ఇంకా ఎన్ని మిఠాయి ఉండలుంటాయి!'' అని అడిగాడు.

''ఏదు ంటాల్చు , వూ వు య్యా!'' అన్నాడు సీద్ధార్థు డు తడు వు కోకుండా.

తన వే నల్లు డు ఇంత చిన్న గణితం తప్పి చెబుతున్నాడేమని వూ ణిక్యం ఆశ్చర్యపొల్చు , ''సిద్ధార్థా, నే చెప్పింది నువ్వు సరిగా అర్థం చేసుకున్నట్టులేదు. నీ దగ్గరున్న పది మిఠాయిల్లో సగం-అంటే అయిదు మిఠాయిలు నీ చెల్లెకిస్తే, ఇంకా నీ దగ్గర ఎన్ని మిఠాయిలుంటాయి?'' అని వివరించి అడిగాడు వూ ణిక్యం.

''ఏదు వి రాల్చు లు ంటాల్చు , వూ వు య్యా!'' అన్నాడు సీద్ధార్థు డు చిరు నవ్వుతో.

''ఛీ, వెధవా! నువ్వెంతో తెలివైనవాడివనుకున్నాను, నీకసలు లెక్కలేరావు,'' అన్నాడు మాణిక్యం చిరాగ్గా. ''లెక్కలు నాకు వచ్చు, మామయ్యా! మా చెల్లెలికేరావు,'' అన్నాడు సీద్ధార్థు డు అదే చిరు నవ్వుతో.

వూ ణిక్యం తెల్లబోల్చు నా, వే నల్లు డి తెలివితేటల విషియు ంలో తను విన్నది నిజవే నని గ్రహించాడు .

– కోనే నాగవెంకట ఆంజనేయులు





పనికిమాలిన ధనం

ఒక దేశంలో ఒక మహాధనికుడు ఉండేవాడు. తాతముత్తాతల నుంచి వాళ్ళది ధనికకుటుంబమే. దానికి తోడు ఆయన ఓడ వర్తకం నుంచి వడ్డీ వ్యాపారం వరకు రకరకాల వ్యాపారాలు చేసి ఏడు తరాలకు సరిపడా డబ్బు కూడబెట్టాడు. అలా ఆయన తను కూడబెట్టిన ధనమంతా మూడు పీపాలలో ఉంచి, వాటిని నేలమాళిగలో ఉంచాడు.

ఒకదాని నిండా బంగారు నాణాలూ, రెండోదాని నిండా వెండినాణాలూ, మూడోదాని నిండా రాగి నాణాలూ ఉండేవి. ధనికుడు రోజూ వెళ్ళి వాటిని ఒకసారి పరిశీలనగా ఎంతో ఆశతో చూసి వచ్చేవాడు.

హఠాత్తుగా ఆ దేశం మీదికి పొరుగు దేశపు సేనలు దండెత్తి వచ్చాయి. అవి అపజయమన్నది లేక దేశాన్ని జయించుకుంటూ రావటం చూసి ధనికుడు భయపడి పారిపోవటానికి నిశ్చయించాడు. ధనం పీపాలు వెంట తీసుకుపోవటం అసాధ్యం గనక, ఆయన మైనం కరిగించి, మూడు పీపాలలోని నాణాలమీదా పోసి, వెళ్ళే హడావుడిలో నేలమాళిగకు తాళం కూడా వెయ్యకుండా సకుటుంబంగా దేశం విడిచి పారిపోయాడు.

కొద్ది రోజులకు శత్రు సైన్యాలు వచ్చి ధనికుడు ఉండిన నగరాన్ని ఆక్రమించాయి. వాళ్ళ దృష్టి మొదట ధనికుల ఇళ్ళ మీద పడింది. సేనాపతి దగ్గిర ఉండి ధనికుల ఇళ్ళలో ఉన్నదంతా ఒక్కటి విడిచిపెట్టకుండా స్వాధీనపరచుకుంటున్నాడు. పారిపోయిన ధనికుడి ఇంట్లో గల పెద్దపెద్ద పీపాలు ఆయన దృష్టిలో పడ్డాయి. వాటిని కాస్సేపు పరిశీలనగా చూశాడు.

‘‘అవి మైనం పీపాలు, అందుకే ఇంటి యజమాని వాటిని వదిలేసి వెళ్ళాడు. వీటిని ఎవరన్నా కొంటారేమో చూడండి,’’ అని శత్రు సేనాపతి తన భటులకు చెప్పాడు.

వాళ్ళు ఎంత ప్రయత్నించినా ఎవరూ వాటిని కొనటానికి రాలేదు. అలా కొన్ని రోజులు గడిచిపోయాయి.

చివరకు ఒక పేదవాడు వచ్చి, ‘‘అయ్యా, నేను మైనంవత్తులు చేసి అమ్ముకుని జీవించే

వాణ్ణి, నాకా పీపాలు చవకగా ఇప్పించండి,'' అని అడిగాడు.

శత్రు సైనికుడొకడు ఆబుదవాడిచ్చిన చిల్లర డబ్బులు తీసి సంతోషంగా జేబులో వేసుకుని, ''వీటికి కాపలా కాయలేక చస్తున్నాను. ఈ పీపాలను త్వరగా ఇంటికి పట్టించుకుపో,'' అన్నాడు.

మైనంవత్తుల వాడు, కూలీల ద్వారా ఆ మూడు పీపాలనూ తన ఇంటికి చేరవేయించాడు. కాని, వాటిని గురించి కొన్నాళ్ళపాటు అసలు పట్టించుకోలేదు.

శత్రువులు వెళ్ళిపోయి, పరిస్థితులు కాస్త స్థిమితపడినాక ఆబుదవాడు మైనం వత్తులు తయారు చేద్దామని ఒక పీపాలోకి చెయ్యి పెట్టేసరికి చేతికేదో గట్టిగా తగిలింది. ఏమిటా అని పైకి తీసి చూస్తే బంగారు నాణాలు! అతడు ఆశ్చర్యపడి ఇంకా జాగ్రత్తగా చూసేసరికి, మైనం కింద పీపానిండా బంగారు నాణాలే! అతడి ఆశ్చర్యానికి అంతు లేకుండా పోయింది.

పేదవాడు ఆత్రంగా మిగిలిన రెండు పీపాలూ పరీక్షించి, వాటి నిండా వెండి, రాగి నాణాలున్నట్టు తెలుసుకున్నాడు. అతనికి అంతు లేని ఆశ్చర్యమూ, సంతోషమూ కలిగాయి. అయితే, అతను ఈ సంగతి ఎవరికీ తెలియనివ్వలేదు. ధనమున్న పీపాలున్న గదికి గట్టి ద్వారమూ, తాళమూ, మిగిలిన బందోబస్తులూ ఏర్పాటు చేసి, దారిద్ర్య భయం లేకపోయినా, పైకి పటాటోపం ఏమీ కనబడకుండా ఎంతో సుఖంగా జీవయాత్ర గడపసాగాడు.

కాలం గడుస్తున్నది. ఆబుదవాడి దగ్గిర ఉన్న నిధి ఎప్పటికి ఖర్చుగాను? ఏ జమీందారు లాగానో ఆడంబరంగా బతకటం ప్రారం



భిస్తూ, ముప్పితిప్పడు. ఏంచేయ్యడానికీ తోచలేదు. రకరకాల ఆలోచనలతో మరికొన్నాళ్ళు గడిపాడు. ఆ తరవాత ఒకనాడు తనమిత్రుడైన దర్జీ దగ్గిర కొన్ని బట్టలు కుట్టించుకుని అతను దర్జీకి గుప్పెడు బంగారు నాణాలిచ్చాడు.

దానిని చూసి దర్జీ ఆశ్చర్యపోయి, "ఇంత డబ్బేమిటి? నేను తీసుకోను. నా శ్రమ ఫలితం నాకు దక్కితే చాలు. నా కుట్టుకూలి నా కిచ్చెయ్యి చాలు," అన్నాడు.

"నా దగ్గిర వెపాదు బంగారం ఉన్నది. ఏం చేసుకునేది? స్నేహితుడు ప్రీతితో ఇచ్చినవి పుచ్చుకోకుండా వద్దంటున్నావు. నువ్వేమైనా ధనవంతుడివి గనకనా? ఈ బంగారు ఉంచు," అన్నాడు మైనంవత్తులు చేసేవాడు.

ఈ మాటలో దర్జీకి ఏమాత్రం నమ్మకం కుదరలేదు. ఏదో తన మంచి దాస్తున్నాడనుకున్నాడు.

"అల్లు నా ఇంతలో నీ కింత బంగారం ఎట్లా వచ్చింది? మతి చెడినట్టు మాట్లాడుతున్నావు" అన్నాడు దర్జీ.

"నా వెంటరా. కళ్ళారా చూతువుగాని," అని మైనంవత్తులు చేసేవాడు, శత్రుసైనికుల నుంచి తను వెపాలు కొన్న సంగతి వివరించి తన దర్జీ మిత్రుణ్ణి తీసుకుపోయి, వెపాలలో ఉన్న బంగారు నాణాలూ, వెండి నాణాలూ, రాగి నాణాలూ చూపించి, "ఇదంతా నేనేం చేసుకునేది? ఇందులో సగం నీ కిస్తాను, పెట్టుకుపో!" అన్నాడు.

దర్జీ తనజేబులోరెండు గుప్పిళ్ళు బంగారు నాణాలు తీసి పోసుకుని, "ఇది చాలు, నేను జీవితాంతందాకా సుఖంగా బతకటానికి. నే నొకటి చెబుతాను విను. ఈ డబ్బు నువ్వు వెయ్యి సంవత్సరాలలో కూడా ఖర్చు చెయ్యలేవు. చచ్చేంత వరకు దీనిని రోజూ చూసి సంతోషించవలసిందే. ఇది పట్టి నిరర్థకమైన డబ్బు. అందు చేత దీన్ని రహస్యంగా పేద వాళ్ళందరికీ పంచెయ్యి. వాళ్ళయినా సుఖపడిపోతారు. డబ్బు సద్వినియోగమవుతుంది," అన్నాడు.

మైనంవత్తులు చేసేవాడికీ సలహా బాగా నచ్చింది. అతను రహస్యంగా తన వెండి బంగారాలను నిరుపేదలకూ, అవసరాల్లో ఉన్న వాళ్ళకూ చాలా వరకు మెల్లమెల్లగా పంచేశాడు. మిగిలిన దానితో జీవితాంతం వరకూ హాయిగా గడిపాడు.




ఆర్య


అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ


చిత్రాలు:
గాంధి అయ్య

వీరసింహుడి సైనికులు ఎంత వెదికినా, వసంతుడి అనుచరులను పట్టుకోలేక పోవడంతో, వీరసింహుడే ఆపనికి స్వయంగా పూనుకున్నాడు. కొందరు సైనికులను వెంటబెట్టుకుని అడవికి వెళ్ళి, డప్పులు మోగించి అలజడి సృష్టించాడు. కొందరు సైనికులు విసిరిన వలలో భల్లూకి పట్టుబడింది. ''ఆగండి!'' అన్న కేక వినడంతో సైనికులు అలాగే నిలబడ్డారు.
















ఛీ, ఛీ. ఈ బాణం వేసినవాడు ఈ పరిసరాలలోనే ఉంటాడు. వెళ్ళి పట్టుకోండి.
వీరసింహుడు ఆగ్రహంతో ఊగిపోతూ, లేఖను చదివాడు.


సైనికులు నలుదిశలా గాలించారు. విల్లు, బాణాలు ధరించి ఒక్కరూ కనిపించలేదు.



హఠాత్తుగా, కేకలు, ఆర్తనాదాలు వినిపించాయి.
ఆ, హతవిధీ! ఆ ఆర్తనాదాలు మాసైనికులనుంచే


కాపాడండి, కాపాడండి.
ఆ, అయ్యో!
హఠాత్తుగా అడవి జంతువులు తమపై విరుచుకు పడడంతో, వీరసింహుడి సైనికులు హడలిపోయారు.
ఎలుగుబంటి చంపేస్తోంది! రక్షించండి!



ప్రభూ! ఇక్కడనుంచి తప్పించుకుందాం!
సరే, రాజధానికి తిరిగివెళదాం.


ఉన్నట్టుండి ఒక కోతి వీరసింహుడి మీదికి ఉరికింది.
ఆ ... కోతి


నా తలపాగా పోయింది.


నా గుర్రమెక్కడ? దానికేమయింది?


వీరసింహుడు చుట్టుపక్కల చూసి పరుగు లంకించుకున్నాడు. కొంత దూరం పరిగెత్తేలోగా, వెనక నుంచి ఒక పులి అతని మీదికి ఉరికింది.
దళనాయకుడి గుర్రం కూడా కనిపించడం లేదు.
అతడు వెల్లకిలా పడ్డాడు. పులి అతడి మీదికి లంఘించి ....
అంతలో గంభీరమైన కంఠస్వరం వినిపించింది.
వీరసింహుడు పైకిలేచి దుస్తులు దులుపుకుంటూ జంతువులను వెనక్కు పిలిచింది ఎవరా అని చుట్టుపక్కల కలయ చూశాడు.
చాలు బాఘా చాలు! ఇక మీ మీ స్థానాలకు తిరిగి వెళ్ళండి. ఇది ఆర్య ఆజ్ఞ!
అతడు జంతువులను ఆజ్ఞాపించడం విచిత్రంగా ఉంది!
ఆర్యా? అతడు ఎవరై ఉంటాడు?


వీరసింహుడు అవమానంతో కుంగిపోయాడు.
ఈ అవమానాన్ని నేనెలా భరించను?
వీరసింహుడు దళనాయకుడితోనూ, దళపతులతోనూ సుదీర్ఘంగా చర్చలు జరిపాడు.
అంతే కదా? అవును ప్రభూ!
అంటే, తిరుగు బాటుదారుల జాడ అసలు కనిపించలేదంటారా.
ప్రభూ! తమరు తీసుకున్న కఠిన చర్యాల కారణంగా వాళ్ళందరూ పారిపోయారు.
అలాగా! అయితే, మనం కొంతకాలం, ఈ సమస్యను ఇలాగే వదిలేద్దాం.


ఆహా! జయానందముని పంపిన మళ్లీ వస్తోంది! బహుశా ముని వస్తూండాలి!
జయనగర్ సామంతుడు సుఖదేవుడు మునికి స్వాగతం పలకడానికి ఆయత్తమయ్యాడు.


ఆహా! మునివర్యులు అప్పుడే ద్వారం దగ్గరికి వచ్చేశారు. ఎదురు వెళ్లి గతం చెబుతాను.
బాఘా, నువ్వు ఇక్కడే ఉండు!


మునివర్యా, తమకిదే నా నమస్కారం స్వీకరించండి!
నిన్ను చూడవలసిన అవసరం ఏర్పడింది.


యువరాజు క్షేమమే కదా?
ఆర్యా క్షేమంగా ఉన్నాడు. నీకో వింతవార్త తెచ్చాను.
-(ఇంకావుంది)

విద్యుత్తులేని సమయం

‘‘ఆ! ఎండ వు ండిపొతోంది. కాస్త ఫ్యాన స్విచవెయ్య వు మ్మ’’ అంటూ వీణ సోఫాలో చతికిల బడింది. అయ్తి తే, తల్లి ఏవీ మాట్లాడలేదు. వీణ తల పైకెత్తి చూసి లైట్లేవీ వెలగడంలేదని గ్రహించింది. ‘‘వద్దు, వద్దు, కరెంటు పోయిందని చెప్పొద్దు,’’ అన్నది వీణ విసు గ్గా.

తల్లి వీ ణ కేసీ చిన్న గా నవ్వుతూ వచ్చి, ‘‘వీణా, ఇది వివరకట. ప్రభు త్వం ఈ రోజు వ ంచి రోజూ వ్లూ వు గంటల పాటు ‘విద్యు త్తుకోత’ విధిం చింది,’’ అన్నది.

‘‘వు ధ్యాహ్నాం వు ండుటెండలను ఎలా భరించడం?’’ అంటూ వ్లూ లిగింది వీణ.

‘‘వు రో వ్లూ ర్గంలేదు . భరించక తప్పేదు . నదీ పిరీవాహిక ప్రాంతాల్లో సరైన వర్షాలు రాక, నీళ్ళ లేక రాష్ట్ర అవసిరాలకు సిరిపిడా ప్రభు త్వం విద్యు త్తు ఉత్పత్తి చేయ్య లేకపొతు న్నది,’’ అన్నది తల్లి.

వీణ గు టగు టా గ్లాసెడు నీళ్ళ తాగి, ‘‘అవ్మూ వు రి ఎలా? వు నం విద్యు త్తును పొదు పు చేసు వ్లూ ర్గవే లేదా?’’ అని అడి గింది.

‘‘లేకేం? వుంది. విద్యు త్తు వ ధా కాకుండా చూ సు కోవడవే. గదివు ంచి వెలుపలికి వెళ్ళేప్పుడు లైట్లు, ఫ్యాన్ల స్విచ్‌లన్నీ ఆఫ్ చేసివెళ్ళడంలాం టిది కూడా ఎంతో వే లు చేస్తుంది’’ అన్నది తల్లి.

వీణ సాలో చ క్కలు చు కు న్నది. తను వెలు పిలికి వెళ్ళే ప్పుడల్లా స్విచ ఆఖ చేయా లనే తలరాలదు . అలాగే వదిలి వెళుతుంది!


‘‘అలాగే వు నం వు రికొన్ని జాగ్ర త్తలు కూడా తీసు కోవచ్చు. ఫ్రిడ్జ్ తలు పిలు చాలాసుపిుతెరిచివుాచడం వల్ల కూడా బోలెడు విద్యు త్తు వ ధా అవుతు ంది. స్నానం చేయ్య గానే హీటర్ స్విచ ఆఖ చేయా లి. ఉపయోగించ నప్పుడు అన్ని విద్యు త్తు ఉపికరణాలనూ ఆఖ చేసి ఉంచాలి. అది చాలా వు ఖ్యం,’’ అన్నది తల్లి.

‘‘చెప్పావుగా. ఇకపైనుంచి క ర్తంచు కుంటా నమ్మ,’’ అన్నది వీణ సంతోషంగా తల ఊపుతూ .

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

రుచుల జాడ!



ఐదు జ్ఞానేంద్రియాలలో రసేంద్రియమైన రుచి ఒకటని వు నకందరికీ తెలు సు. నాలు క వీు ది స్వాదు వు కుళాల ద్వారా వు నం తినేవాటి రు చిని గ్రహిస్తాం.

అయితే నాలుక ముఖ్యమైన నాలుగు రుచుల జాడనే పిసిగట్టగలదు. తీపి, ఉప్పు, పుల్ల, పుల్లచేదు ఈ నాలు గు రు చు లనే వెంటనే గ్రహించగలదు. వి గిలిన రు చు లను వాసిన ద్వారా గ్రహిస్తావు న్న వూ ట. జలు బు చేసినప్పుడు, తినే ఆహారం రు చి తెలియు క పోవడానికి ఇదే కారణం.

వు ను షు ల ఘ్రా ణశక్తి జంతు వుల ఘ్రా ణశక్తిలో సిగవే ఉంటు ంది. అయి నా, ఘు వు ఘు వు లాడే వంటల వాసినలు నోరూ రిస్తాయి. చేపలు తావు తినే ఆహారం రుచిని తెలుసుకోవడానికి తమ రెక్కలను, తోకలను, నోళ్ళను ఉపయోగిస్తాయి. ఈగల్లాంటి కీటకాలు తవు పాదాల వీు ద రు చి బొడిపేల ద్వారా రు చిని గ్రహిస్తాయి.

మన పరిసరాలు :

నీళ్ళు తాగని కప్పలు!

కప్పలు ఉభయ చరాలయి నప్పటికీ, ఎక్కువ కాలం నీళ్ళలోనే గడు పుతాయ న్న సింగతి అందరికీ తెలిసి నదే.

నిజానికి, కప్పలు నీటి ఒడ్డున గు డ్లు పెడతాయి. కప్ప పిల్లలు చేప పిల్లల్లా ఈదు కుంటూ వెళతాయి. అయి నా, కప్పలు ఒక్క బొట్టు నీళ్ళు కూడా తాగవు. దానికి అవసరమైన అవయవం లేకపోవడమే అందుకు కారణం.

నీళ్ళ నుంచి భూ వి వీు దికి వచ్చి నడిచిన తొలి నాలుగు కాళ్ళైన కప్పలు ఇలా నీళ్ళు తాగకుండా ఉన్నా యంటే వింతగానే ఉంటు ంది. కప్పలు తవు పారగ మ్యమైన చర్మం ద్వారా నీళ్ళు ‘తాగుతాయి’, శ్వాసి స్తాయి. ఇలాంటి చర్మం కలిగి ఉండడం వల్ల, గాలితో పాటు, శరీరంలోని ఇతర ద్రవపదార్థాలు కూడా వెలుపలికి వెళ్ళిపోయే ప్రమాదం లేకపోలేదు. అందు వల్ల చర్మాన్ని ఎప్పుడూ తడిగా ఉంచు కోవలసిన అవసరం ఏర్పడు తు ంది. ఈ కారణంగానే కప్పలు ఎల్లప్పుడూ జలవనరు ల సివీు పంలోనే ఉండవలసిన నిర్బంధం ఏర్పడు తోంది.



విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

తిన్నగా నడవాలంటే...

కళ్ళకు గంతలు కట్టుకుంటే తిన్నగా అంటే, సిరళ రేఖ గీచినట్టు నడవలేవు న్న సింగతి వీ కు తెలుసా? అవును, నడవలేము. చాలా ప్రయోగాలు ఈ నిజాన్ని ఋ జుమచేశాయి . నడవడవే కాదు ; వు న చేతు లను కూడా తిన్నని రేఖ వీ దు గా ఊపిుతూ నడవలేవు ని తెలియవచ్చింది.

వూ నవ శరీరం అను రూ పింగా లేకుండా అనౌష్ఠవంగా ఉండడవే దీనికి కారణం. వు న



శరీరం రెండు పార్శ్వాలు అను రూ పింగా లేమూ అస్థిపంజరానికి రెండు వైపులా ఉన్న పాదాలూ, కండరాల పొందికా, నిటారుగా ఉన్న వెన్నెముకా ఇవన్నీ కూడా ఈ అనౌష్ఠవానికి దోహ దం చేస్తున్నాయి .

అందు వల్ల కళ్ళు వూ సు కుని నడిచేప్పుడు , వు న నడక తీరు ను శరీర నిర్మాణం, కండరాల కదలిక ప్రభావితం చేస్తాయి . అందు వల్లే తిన్నగా నడవాలంటే కళ్ళు తెరు చు కుని వు రీ నడవాలి!

లోకజ్ఞానం

భాషా సాహిత్యాలు



1. 'బు ద్ధ చరిత' గ్రంథకర్త ఎవరు ?



2. జ్ఞానపీఠ పురస్కార ప్రథవు గ్రహీత ఎవరు ?



3. రావూ యు ణాన్ని తవి ళంలో రచించిన వారెవరు ?



4. వికటకవిగాపొందిన శ్రీక ష్ణదేవరాయు ల ఆస్థాన కవి ఎవరు ?



5. ఉత్తరోత్తరా బాలగంగాధర తిలక్ సింపాదకత్వం వహించిన వు రాఠీ వార్తాపత్రిక 'కేసరి' సింస్థాపికులు ఎవరు ?

(సివూ ధానాలు 66వ పుజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ



ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని,
చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా?
రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



KALANIKETAN BABU



NARAYANAMURTHY TATA

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు జనవరి 2005 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.

ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ఆఫీసర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097.

ఫొటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫొటో : సంతకో కోడిమొజు!
రెండవ ఫొటో : సంపాదనకో కోడెత్రాచు!!

అభినందనలు

సెప్టెంబర్ నెల పోటీ ఫలితాలు

కె.వి.ఎస్. ప్రణవకాశ్యప్
S/o. కె. ఎం. పురుషోత్తమరావు
7-7-18, లాయరుపేట
ఒంగోలు 523 022, ప్రకాశం జిల్లా (ఆం.ప్ర)

సమాధానాలు

1. అశ్వఘోషుడు
2. జి. శంకర కురూప్(మలయాళం)
3. కంబన
4. తెనాలి రామకృష్ణుడు
5. విష్ణు చిప్లూణకర (1850-82)

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor : B. Viswanatha Reddi (Viswam)

Chandamama (Telugu) November 2004
Regd No. TN/PMG(CCR)-590/03-05
Regd. with Registrar of Newspaper for India No. 1114/57
Licensed to post without prepayment No. 373/03-05 Foreign - WPP. No. 374/03-05





Be the luckiest one in town!

Collect wrappers to complete the lucky letters "NUTRINE ECLAIRS", answer the question and you can win fabulous prizes!



100 Nokia camera mobile phones to be won!



100 LG 14" Colour TV's to be won!



5000 Nutrine Watches to be won!



20,000 Business Games to be won!

*Conditions apply



ఈ క్రింది ప్రశ్నకు జవాబు వ్రాయండి (టిక్ చెయ్యండి):
ఎన్ని అక్షరాలు చేరితే "NUTRINE ECLAIRS" పదములు పూర్తవుతాయి?
☐ 10 ☐ 12 ☐ 14

పేరు .... వయస్సు ....
డోర్ నం. .... వీధి ....
పట్టణం/గ్రామం .... జిల్లా ....
రాష్ట్రం .... పిన్‌కోడ్ .... టెలిఫోన్: ....

నింపి పంపవలసిన చిరునామా:
న్యూట్రిన్, పోస్ట్ బాక్స్ నం. 1056, కిల్పాక్, చెన్నై - 10.